RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 129 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం,నవంబర్,11,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 129 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday,November,11,2025 | PAGES : 8 RS : 4 /- |




## గజగజ వణుకుతున్న..

# తెలంగాణ

### మరింత పెరగనున్న చలి తీవ్రత

- రాబోయే మూడు రోజులు ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం
- సాధారణం కన్నా 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదు
- ఉత్తర, ఈశాన్య గాలుల ప్రభావమే కారణమంటున్న వాతావరణ శాఖ
- ఇప్పటికే పలు జిల్లాల్లో గణనీయంగా తగ్గిన రాత్రి ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రాన్ని చలి గజగజ వణికిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా తక్కువగా నమోదవుతుండగా, రానున్న మూడు రోజులు చలి తీవ్రత మరింత పెరగనుందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. నేడు, రేపు, ఎల్లుండి సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ ఏడాది రాష్ట్రంలో అధిక వర్షపాతం నమోదు కావడం, దానికి తోడు ప్రస్తుతం ఉత్తర, ఈశాన్య ప్రాంతాల నుంచి చల్లని గాలులు తెలంగాణ వైపు వీస్తుండటమే చలి తీవ్రత పెరగడానికి ప్రధాన కారణాలని వాతావరణ శాఖ అధికారులు విశ్లేషిస్తున్నారు.

## ఢిల్లీ ఎర్రకోట వద్ద కారులో

# భారీ పేలుడు...




### ఘటనలో 9 మంది మృతి, 20 మందికి తీవ్ర గాయాలు

**శరీర భాగాలు ఎగిరిపడ్డాయని చెప్పిన ప్రత్యక్ష సాక్షి**

**పేలుడు ధాటికి కంపించిన సమీప భవనాలు**

**ఢిల్లీ,నవంబర్,10:** దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఎర్రకోట సమీపంలో జరిగిన ఓ కారు పేలుడు ఘటనలో 9 మంది అక్కడికక్కడే మృతిచెందగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. పర్యాటకులతో నిత్యంరద్దీగా ఉండే ప్రాంతంలో ఈ ఘటన జరగడంతో స్థానికంగా తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ భయానక ఘటనను ప్రత్యక్షంగా చూసిన ఒక వ్యక్తి ఎన్డీటీవీతో మాట్లాడుతూ తన అనుభవాన్ని పంచుకున్నారు. "నా కళ్ల ముందే శరీర భాగాలు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడ్డాయి. ఒక చేయిని నేను చూశాను. ఆ పేలుడు శబ్దం ఎంత బలంగా ఉందంటే, నా చెవులు కాసేపటి వరకు పనిచేయలేదు.
ఆ దృశ్యాన్ని మాటల్లో వర్ణించలేను" అని తీవ్ర భయాందోళనతో తెలిపారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెం.1బయట ఆగి ఉన్న వాహనంలో ఈ విస్ఫోటనం సంభవించింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాలు, దుకాణాల కిటికీలు, తలుపులు కంపించాయని మరో ప్రత్యక్ష సాక్షి వివరించారు. ఈ ప్రదేశం జామా మసీద్‌కు కేవలం 1.1 కిలోమీటర్ల దూరంలో, గురుద్వారా సిస్ గంజ్ సాహిబ్‌కు కొన్ని వందల మీటర్ల దూరంలోనే ఉంది. పేలుడు తర్వాత మంటలు చెలరేగి మరికొన్ని కార్లకు కూడా వ్యాపించాయి. "మా ఇంటి టెర్రస్ పైనుంచి పెద్ద మంటల గోళం కనిపించింది. ఏం జరిగిందోనని కంగారుగా కిందకు పరిగెత్తుకొచ్చాను," అని గురుద్వారా సమీపంలో నివసించే ఒక వ్యక్తి ఎన్డీటీవీకి చెప్పారు.




## మాయమైన మనిషి

# అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మనిషిన్నవాడు మాయమైపోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్ను మూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది.



## అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి

**అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం**

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అందెశ్రీ మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచంలో తీరని లోటు అని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ప్రధాని పోస్టు పెట్టారు. "అందెశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఆయన.. ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే, ప్రజల సాంఘిక హృదయ స్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉంది. సామాజిక స్పృహను.. సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన ఆయన విధానం అద్వితీయం. అందెశ్రీ కుటుంబానికి, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా"అని మోదీ పేర్కొన్నారు.




## నేడు జూబ్లీహిల్స్

# ఉప ఎన్నిక

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు తరలిని ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోంగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్‌విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాలపర్యవేక్షణ జరుగనుం ది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. సమ స్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు.



## అందెశ్రీ మరణం

# తీరనిలోటు

**భౌతిక కాయం వద్ద కిషన్ రెడ్డి నివాళి**


**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అందెశ్రీతో పాల్గొనే అవకాశం తనకు వచ్చిందని గుర్తుచేశారు. తనతో పాటు పోరుయాత్రలో చాలా సభల్లో ఆయన పాల్గొనేవారని చెప్పుకొచ్చారు.



## చకచకా కొనసాగుతున్న

# మేడారం పనులు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** మేడారం జాతరలో విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలను నివారించేందుకు తెలంగాణ విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందుకోసం రూ. 4 కోట్లతో 37 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. ఈ అత్యాధునిక సాంకేతికతతో భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా, భద్రత కల్పించనున్నారు.తెలంగాణ గిరిజనుల పండగ.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా విద్యుత్తు సరఫరాలో తరచూ ఏర్పడే అంతరాయాలను, ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్తు శాఖ ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టింది. వర్షంతో కూడిన ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్తు తీగలపై పడడం, వాటి వల్ల సరఫరాలో అంతరాయం కలగడం సర్వసాధారణం.అంతేకాక, దట్టమైన అటవీ ప్రాంతంలో జరిగే ఈజాతర సమయం లో దుకాణదారులు నేరుగా వైర్లను తగిలించుకుని విద్యుత్తును వాడుకోవడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉంది. ఇక నుంచి వ్యాపారులు విద్యుత్ చౌర్యానికి పాల్పడటం కదరదు.




## సర్వశక్తులు ఒడ్డిన

# పార్టీలు

**హైదరాబాద్, నవంబర్ 10,:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ అని చెప్పాలి. ఈ ఉప ఎన్నిక ఫలితంతో అన్ని అనుమానాలకు చెక్ పెట్టవచ్చున్నది ఆయన ఆలోచన. అదే సమయంలో ఏ మాత్రం తేడా వచ్చినా అందుకు రేవంత్ రెడ్డి పార్టీ పరంగా ఇబ్బందులు కూడా ఎదుర్కొనాల్సి వస్తుంది. అందుకే ముఖ్యమంత్రి హోదాలో కూడా రేవంత్ రెడ్డి బస్తీ పర్యటనలు చేస్తూ, కార్నర్ మీటింగ్ లలో పాల్గొంటూ, రోడ్ షో లు చేస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వశక్తులూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం వినియోగిస్తున్నారు.

# హత్యకు దారి తీసిన అక్రమ సంబంధం


## ఆగమైన పసి పిల్లల జీవితాలు..




**కుత్బుల్లాపూర్, నవంబర్ 10, (తెలంగాణ దిశ) :**దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో వివాహేతర సంబంధం హత్యకు దారి తీసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూరారం కాలనీ రాజీవ్ గృహకల్పకు చెందిన సున్నపోల్ల రమేష్ (35)కు మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చిట్కూల బలరాం – మల్లమ్మ కూతురు స్వాతి(28) తో గత 15 సంవత్సరాల క్రితం వివాహమైంది.వీరికి ఇద్దరు కుమారులు హర్ష వర్ధన్(9), వరుణ్(12) ఉన్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం స్వాతి తన అత్తతో గొడవపడి భర్త పిల్లలతో కలిసి గ్రీన్ హిల్స్ లోని ఓ అపార్ట్ మెంట్ లో అద్దెకు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అపార్ట్ మెంట్ యజమాని అయిన బోయ కిషన్ (43) ఎల్లమ్మ బండ నివాసి. తన ఆర్థిక, రాజకీయ పలుకుబడితో రౌడీ షీటర్ గా చలామణి అవుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లల్లో ఆస్తులు సంపాదించి సుఖ భోగాలకు అలవాటు పడ్డాడు. అందులో భాగంగా గ్రీన్ హిల్స్ కాలనీలోని తన అపార్ట్ మెంట్ లో అద్దెకు ఉంటున్న స్వాతి పై తన కన్నుపడింది. ఎలాగైనా స్వాతిని లోబర్చుకొని అనుభవించాలని ప్లాన్ వేశాడు. స్వాతి కుటుంబం యొక్క ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని స్వాతికి మాయమాటలు చెప్పి డబ్బు ఆశ చూపి లొంగదీసు కున్నాడు. ఆలాగత సంవత్సర కాలంగా స్వాతితో బోయ కిషన్ అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. అనుమానం వచ్చిన స్వాతి భర్త రమేష్ మొదట్లో పలు మార్లు తన భార్యను మందలించాడు. ఐనా తీరుమర్చుకోని స్వాతి తన తల్లి మల్లమ్మ, ప్రియుడు కిషన్ తో కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డుపడుతున్న రమేష్ ను అడ్డు తొలగించు కోవాలని భావించారు. పథకం ప్రకారం రమేష్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారు. గత సంవత్సర కాలం నుండి స్వాతి తన భర్త రమేష్ ను వదిలేసి తన పిల్లలతో ఒంటరిగా బోయ కిషన్ అపార్ట్ మెంట్ లోనే నివాసముంటూ తన అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తుంది. నాటి నుండి కిషన్, స్వాతి లు ఇద్దరు స్వంత భార్య భర్తల్లా వ్యవహరిస్తూ సినిమాలు, షికార్లు, యాత్రలు తిరుగుతూ అడ్డూ అదుపు లేకుండా వారి అక్రమ సంబంధాన్ని కొనసాగించారు. తన భర్తను సైతం వదులుకొని తనతోనే సహజీవనం కొనసాగిస్తున్నందుకు అప్పటికే పెళ్ళై భార్య పిల్లలు ఉన్న కిషన్ తో తనను రెండవ పెళ్లి చేసుకోవాలని స్వాతి ఒత్తిడి చేసింది. కిషన్ అపార్ట్ మెంట్ లో అద్దె కుంటున్నవారి నుండి స్వాతి అద్దెలు వసూలు చేస్తూ తనే వాడుకునేది. అంతటితోఆగకుండా తాను ఉంటున్న అపార్ట్ మెంట్ ను తన పేరున రాసి ఇవ్వాలని కిషన్ తో పట్టు బట్టింది. ఈ వ్యవహారమంతా బోయ కిషన్ కుటుంబ సభ్యులు తెలిసింది. అప్పటి నుండి వారి మధ్య గొడవలు మొదలయ్యాయి. గత పది రోజుల క్రితం కిషన్ కుటుంబ



సభ్యులుస్వాతి ఉంటున్న నివాసానికి వచ్చి అక్రమ సంబంధాన్ని మాను కోవాలని లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించి వెళ్లినట్లు సమాచారం. ఐనా తీరు మార్చుకోకపోవడంతో ఎలాగైనా స్వాతిని అడ్డు తొలగించుకోవాలని బోయ కిషన్ కుటుంబ సభ్యులు భావించారు. బౌరంపేట్ కెఎల్ హెచ్ యూనివర్సిటీ సమీపంలో ఫుడ్ కోర్ట్ నిర్వహిస్తున్న బోయ కిషన్ అల్లుడు బోయ రాజేష్ (26) తన ఫుడ్ కోర్ట్ లో పని చేస్తున్న నడిందొడ్డి వంశీ (24) తో కలిసి స్వాతి హత్యకు కుట్ర పన్నారు. అందులో భాగంగా శనివారం తెల్లవారుజాము న సుమారు 5 గంటల సమయంలో బోయ రాజేష్, కిందొడ్డి వంశీ లు కలిసి గ్రీన్ హిల్స్ కాలనీ లోని అపార్ట్ మెంట్ లో నివాసముంటున్న స్వాతిని పసి వయసు ఉన్న తన కొడుకు కళ్ళ ముందే అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. సంబంధిత దృశ్యాలు అక్కడున్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. తరువాత పోలీసుల ఎదుట నిందితుడు బోయ రాజేష్ లొంగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి స్వాతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరారీలో ఉన్న నడిందొడ్డి వంశీ, బోయ కిషన్ లను అరెస్ట్ చేసి వారి నుండిమూడు సెల్ ఫోన్లు, హత్యకు ఉపయోగించిన ఒక కత్తి, ఐ 10 కారు ను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం దుండిగల్ పోలీస్ స్టేషన్ లో మేడ్చల్ డివిజన్ ఏసీపీ సిహెచ్. శంకర్ రెడ్డి దుందిగల్ సిఐ పి.సతీష్, డిఐ ఎం. బాల్ రెడ్డి, ఎస్ ఐ యం. రామ్ మోహన్ రెడ్డి, డబ్ల్యూఎస్ఐ టి. సరళ, హెచ్ సి ప్రభాకర్ రెడ్డి, పిసి వి.రాజు, గణేష్ కుమార్, రమేష్ ల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మొత్తం ముగ్గురిని బోయ రాజేష్(26)ను ఏ1 గా, నడిందొడ్డి వంశీ(24) ను ఏ2 గా, బోయ కిషన్ (43) ను ఏ3 గా ఛార్జిషీట్ లో చేర్చి కేసు నమోదు చేసి కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించారు.



## సోనాల మండలంలో పెద్దపులి కలకలం..!

బోథ్: ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని చింతలబోరీ ప్రాజెక్ట్ సమీపంలో పెద్దపులిని చూసినట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడికి వెళ్లి పెద్ద పులి సంచరిస్తున్నదని నిర్ధారించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ప్రణయ్ మాట్లాడుతూ బోథ్ అటవీ రేంజ్ పరిధిలో పెద్ద పులి సంచరిస్తున్నదని మారుమూల గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తుంది కావున పశువుల కాపరులు, ఇతరులు ఎవరు కూడా అటవీ ప్రాంతాలకు వెళ్ళవద్దన్నారు. ప్రస్తుతం పత్తి సీజన్ కావడం తో వ్యవసాయ కూలీలు పత్తిని తీసేందుకు వెళ్తారని, అలాంటి వాళ్ళు ముఖానికి వెనుక భాగం లో బెదురు మాస్క్ లు ధరించాలని, ఉదయం పూట వెళ్లి సాయంత్రానికి ముందు ఇంటికి వెళ్లిపోవాలని విజ్ఞప్తి చేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న సమీప గ్రామాల ప్రజలు అడవిలోకి వెళ్లొద్దని వ్యవసాయ పనులకు వెళ్లేవారు గుంపులు గుంపులుగా కలిసి వెళ్లాలని సూచించారు. అలాగే ఎవరైనా జంతువుల కోసం విద్యుత్ గాని, విష ప్రయోగం చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. స్థానికులు, రైతులు మాట్లాడుతూ పంట చేతికి వస్తున్న తరుణంలో మళ్లీ పులి సంచరిస్తుండటంతో అటవీ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లాలంటేనే భయంగా ఉందన్నారు. పత్తి తీయడానికి కూలీలు కూడా వెనుకడుగు వేసే అవకాశముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద అన్నదానం

### - ఆర్థికంగా సహకరించిన సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ దిశ) :**తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం సామాజిక కార్యకర్త కొమ్మరాజుల వెంకటేష్ ఆర్థిక సహకారంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రెండవ విడత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది తమ సమస్యలను పరిష్కారం కోసం వచ్చి వెళుతుంటారని అన్నారు. అటువంటి వారి కోసం తమ సంస్థ నుండి ఎంతో కొంత సహకారం అందించాలని "ప్రతి సోమవారం- అన్న ప్రసాద వితరణ" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రెండవ విడత నిర్వహించామని మొదటి విడత కంటే రెండవ విడతలో ఎక్కువ మందికి అన్న ప్రసాద వితరణ చేసామని అన్నారు. ప్రతి సోమవారం రైతు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వివిధ వర్గాల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఇటువంటి పుణ్య కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరింత ఎక్కువ మందికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా ఈ రోజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కొమ్మరాజుల వెంకటేష్ ఆర్థిక సాయం అందించారని, వారికి సంస్థ తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్గనైజేషన్ స్థాపించిన నాటి నుండి ఏదో ఒక సేవా కార్యక్రమం చేస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో కూడా అనేకసార్లు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో వద్ద నిర్వహించే ప్రతి సోమవారం రైతు- అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చే దాతలు 90320 88236 నెంబర్ లో సంప్రదించాలన్నారు. తదనంతరం తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్ అంబాల మల్లేష్ అంబాల విష్ణు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ఆఫ్ లా లో వరంగల్ వాసి కలకోల అనిల్‌కు గోల్డ్ మెడల్



### - న్యూఢిల్లీ వేదికగా అనిల్‌కు గోల్డ్ మెడల్‌తో సత్కారం..

**వరంగల్,నవంబర్ 10, (తెలంగాణ దిశ) :** మాస్టర్ ఆఫ్లాలో వరంగల్ కు చెందిన కలకోలా అనిల్ కు గోల్డ్ మెడల్ లభించింది. సోనేపట్ లోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం మూడవ వార్షికోత్సవాన్ని నవంబర్ ఏడున తేదీన న్యూఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారత ఉప రాష్ట్రపతి సిపి. రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తి చేసిన కలకోలా అనిల్ కు గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ తల్లిదండ్రులు కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుకల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా వరంగల్ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాద వృత్తిలో ఎంతో మంది పేద వారికి సహాయ సహకారాలు అంది స్తున్న తమ కు మారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉద్వేగభరితమయ్యారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకోవడం తన అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు ఆయనను అభినందించాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగి పోయారు. ఇది జీవితంలో మరిచిపోలేనిదంటూ ఉద్విగ్న భరిత ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# టీఎస్ జెయు జగిత్యాల జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**జగిత్యాల, నవంబర్ 10, ( తెలంగాణ దిశ) :**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జెయు) జగిత్యాల జిల్లా ప్రథమ మహాసభ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ సమావేశానికి టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం మాట్లాడుతూకేంద్రంలో నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఆఫ్ (ఇండియా) అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీఎస్ జెయు) కొనసాగుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా యూనియన్ పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ జెయు జిల్లా అధ్యక్షులుగా పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జోరిగే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లారెడ్డి, దీకొండ మురళి, తనుగుల అజయ్, సహాయ కార్యదర్శులుగా గంగాధర్, కొయల్కర్ నరేష్, కోశాధికారిగా దొమ్మటి శశాంక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మెన శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా జెంజూరు గంగాధర్, ఆవుల చంద్రశేఖర్ సభ్యులు ప్రభాకర్, రాజేష్, పవన్ కుమార్, మేడిపల్లి గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.

# వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని కోరుతూ ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ దిశ) :**వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్.పి.ఆర్.డి ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 34 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. నాగలక్ష్మి మాట్లాడుతూ మూడు సంవత్సరాలు గడిచిన ప్రభుత్వ ఉత్తర్వులు 34 అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జీఓ 34 ద్వారా మహిళ శిశు సంక్షేమ శాఖ మధ్య జిల్లాలలో అందుబాటులో ఉన్న ఉద్యోగులను సర్దుబాటు చేసి వికలాంగుల శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని ఆమె కోరారు. ఇందుకోసం 2022 డిసెంబర్ రెండవ



తేదీన ఉత్తర్వులు జారీ చేసి ప్ మూడు సంవత్సరాలు గడిచిన ఇంకా అమలకు నోచుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 34ను అమలు చేసే వరకు ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్, కోశాధికారి మల్లేశ్, జిల్లా కమిటీ సభ్యులు రవేష్, శివ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్టాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యాలంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహార్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

## నిజాంపేట్ సర్వే నెంబర్ 191లో రెండు వేల గజాల

# ప్రభుత్వ స్థలం కబ్జా...

- ఇప్పటికే ఆరు గదుల నిర్మాణం
- పాక్షిక కూల్చివేతలకే రెవెన్యూ పరిమితం
- ఒక్కో 60 గజాల ప్లాట్ రూ. 30 లక్షలకు విక్రయం
- చోద్యం చూస్తున్న బాచుపల్లి రెవెన్యూ...







191 సర్వేనెంబర్ ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కబ్జా రూము ముందు భాగం మాత్రమే కూల్చిన రెవెన్యూ

**కుత్బుల్లాపూర్, నవంబర్ 10, (తెలంగాణ దిశ) :** నిజాంపేట సర్వేనెంబర్191 సైదప్ప బస్తీ ప్రభుత్వ స్థలంలో జోరుగా కబ్జాలు వెలుస్తున్నాయి. సుమారు 2000 గజాలలో కబ్జాదారులు ఇప్పటికే ఆరు గదులు నిర్మించి ఒక్కో 60 గజాల ప్లాటును రూ. 25 నుండి రూ. 30 లక్షల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల ఉదాసీనత, స్థానిక రాజకీయ నాయకులు తోడు కావడంతో కబ్జాదారులు ఇష్టారీతిన అందిన కాడికి ప్రభుత్వ స్థలాలను కబ్జాలు పెడుతూ సింగిల్ రూమ్ లు నిర్మిస్తూ అమాయకులకు విక్రయాలు జరుపుతున్నారు. అధికారం ఎక్కడ ఉంటే అక్కడే తిష్ట వేసి వారికింత వీరికింత అన్నట్లుగా వాటాలు పంచుకుంటూ ప్రభుత్వ స్థలాల ను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. 2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఈ 191 సర్వే నెంబర్లో సుమారు 200 మంది లబ్ధిదారులకు 60 గజాల నివాస స్థలాలను అందించింది. అనంతరం సుమారు 2000 ప్రభుత్వ స్థలం ప్రజా అవసరాల కొరకు ఖాళీగా వదిలేసింది. దీంతో స్థానికంగా నివసించే ఓ కబ్జాదారుడు ఆ స్థలంపై దృష్టి పెట్టాడు. స్థానిక నేతలను, మరి కొన్ని వర్గాలను కలుపుకొని అందులో ప్లాటింగ్ నిర్వహిస్తూ ఒక్కో ప్లాట్ ను 25 నుంచి 30 లక్షలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. రెవెన్యూ అధికారులు అడపదలపాం స్వల్ప మొత్తంలో డీమాలేషన్ నిర్వహించిన కబ్జాలు మాత్రం పూర్తిగా తీసివేయట్లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత సంవత్సరం కాలంగా ఈ కబ్జాకత నడుస్తూనే ఉంది. దీని నివారణకు రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి పటిష్ట నిర్ణయాలు తీసుకోకపోవడంతో ఇక్కడ ప్రభుత్వ స్థలాన్ని చూపిస్తూ లక్షలాది రూపాయలకు ఆ స్థలాలను అమ్ముకుంటూ కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నారు. గత కొంతకాలంగా మొత్తం ఆరు సింగిల్ రూమ్ లను నిర్మించి రెండు కోట్ల రూపాయలకు విక్రయించినట్లు విక్రయించినట్లు ఆరోపణలు గుప్ప మంటున్నాయి. పది రోజుల క్రితం 2 రూములు నిర్మించిన కబ్జాదారులు అగ మేఘాలపై వాటిని అమ్మకాలకు పెట్టినట్లు సమాచారం. వారం క్రితం స్థానిక బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు నూతనంగా నిర్మించిన రెండు గదులను హడావుడి చేసి డిమాలేషన్ పేరుతో తలుపు దర్వాజలు మాత్రమే పాక్షికంగా కూల్చి వాటిని పెద్ద ఎత్తుగా కూల్చివేతలు చేపట్టామని చెప్పడం స్థానికులను ఆశ్చర్యపరిచింది. కారణాలు ఏమైనా బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్ 191 సైదప్ప బస్తి ప్రభుత్వ స్థలంలో పిలుస్తున్న కబ్జాలను నియంత్రించడంలో అలసత్వం వహిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ కబ్జాలను చేపట్టి బస్తినేత ఎవరు అధికారంలో ఉంటే వారిని కలుపుకొని వెళుతున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం అధికార పార్టీలో ఉన్న ఒక వర్గం నేత దగ్గరికి తరచూ వెళ్తూ తనకు సహకరించాలని కోరినట్లు అందుకు తగిన ఏర్పాట్లను మాట్లాడుకున్నట్లు సమాచారం.





అయితే అదే పార్టీలోని మరో నేత ఇప్పుడు ఏర్పడిన కబ్జాలు పెట్టిన 6 రూములను కూల్చివేయాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ప్రభుత్వ స్థలంలో ఏర్ప డుతున్న కబ్జాలను ఎప్పటికప్పుడే తీసివేయాల్సిన రెవెన్యూ అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారు తెలియని పరిస్థితి. గతంలో స్థానిక తాసిల్దార్ ఫూల్ సింగ్ ఇక్కడ ఏర్పడుతున్న కబ్జాలపై సీరియస్గా తీసుకోవడంతో కొంతమేర కబ్జాలు నియంత్రించినట్లు అయింది. వారం క్రితం ఏర్పడిన రెండు నూతన గదులను ఇటీవల రెవెన్యూ ఇన్ స్పెక్టర్, వారి టీం కూల్చివేతలను పూర్తిగా చేయకుండా అసంపూర్తిగా వదిలేసి రావడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జరుగుతున్న కబ్జాలపై స్థానిక మండల రెవెన్యూ అధికారులు పూర్తిగా దృష్టి సారించకపోతే జిల్లా కలెక్టర్, హైడ్రా అధికారుల దృష్టికి ఈ కబ్జాల కథలను తీసుకువెళ్లేందుకు స్థానికంగా పలువురు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సర్వేనెంబర్ 191 సైదిప్ప బస్తి ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు అవుతున్న కబ్జాలను ఇప్పటికైనా పూర్తిస్థాయిలో తొలగించివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.




ఇటీవల రెవెన్యూ అధికారులు అ సంపూర్తి కూల్చి వేసిన దృశ్యం.

# చెప్పేదొకటి..!? చేసేదొకటి...!?

మీడియా సమావేశాల్లో చిలక పలుకులు..., - కాసుల కోసం అడ్డదారులు..!? దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట రెడ్డి.. - ఈ మామూళ్ల దందాలో టీపిఓ కమిషనర్ కు తెలిసే జరుగుతుందా..!?? - జర చెవిన పెట్టుండ్రి.. అంటున్నారు స్థానికులు..








**దమ్మాయిగూడ, నవంబర్ 10, (తెలంగాణ దిశ) :** దమ్మాయిగూడ మున్సిపల్ లో స్థానికంగా ఎక్కడ చూసినా అక్రమ నిర్మా ణాల వ్యవహారమే జోరుగా కొనసాగుతు న్నాయి. అక్రమ నిర్మాణాలకు ప్రధాన కారణం కంచే చేను మేస్తే అన్న విధంగా మున్సిపల్ కమిషనరే కమీషన్లకు పాల్పడితే ఇక అడిగే నాథుడు ఎవరంటూ స్థానికులు గుర్రు మంటున్నారు. స్థానికంగా ఎక్కడ చూసినా అక్రమ షెడ్ల పనులు జోరుగా కొనసాగుతున్నాయి. ఇక పాత భవనాలపై అదనపు అంతస్తులు పర్మిషన్లు లేకుండా ఎంచక్కా అద్దాల మేడల్లా రూపుదిద్దుకుంటున్నాయి. ఇదేమిటని ప్రశ్నించిన సదరు కమిషనర్ మాత్రం కమీషన్లకు అలవాటు పడ్డారో ఏమోగానీ మొత్తానికి అక్రమ షెడ్ల నిర్మాణాలు, పాత భవనాలపై కొత్త నిర్మాణ అంతస్తులు ఎంచక్క రూపుదిద్దుకుంటున్నాయి. అసలే తెలంగాణ రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి లోటు బడ్జెట్ తో ప్రభుత్వాన్ని ఎలా నడిపించాలని ఆలోచిస్తూ మునిసిపల్ నుంచి వచ్చే ఆదాయాన్ని పెంచాలనే ఆలోచనతో ఉంటే ఇలాంటి మున్సిపల్ కమిషనర్ తో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మొత్తానికి కమిషనర్ వెంకట్ రెడ్డి ఎప్పుడైతే దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అక్రమ నిర్మాణాలు ఊపందుకున్నాయి. అక్రమ నిర్మాణాలతో పాటు అక్రమ షెడ్లు, పాత భవనంపై అదనపు అంతస్తుల నిర్మాణం, అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల విషయంలో జిల్లా కలెక్టర్ తో పాటు తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ కు సైతం ఫిర్యాదులు అందాయి. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# మోడీ హత్యకు కుట్ర జరిగిందా?



అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రధానమంత్రిగా ఉన్నారు నరేంద్ర మోడీ. అంతేకాదు అమెరికా లాంటి దేశాలను సైతం సవాల్ చేస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. స్నేహాన్ని ఇతర దేశాలతో కొనసాగిస్తూనే.. అవసరమైన సందర్భాల్లో భారత సైనిక సత్తాను ఇతర దేశాలకు అర్థమయ్యేలా చెబుతున్నారు. రక్షణ రంగంలో.. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో.. వైద్యరంగంలో అనేకమార్పులకు శ్రీకారం చుడుతున్నారు. ఒకరకంగా ఆధునిక భారత్ ను నిర్మిస్తున్నారు నరేంద్ర మోడీ. అమెరికా నుంచి మొదలు పెడితే ఆఫ్రికా వరకు భారతదేశంతో గతంలో ఉన్న దానికంటే గొప్పగా దౌత్య సంబంధాలను మెరుగుపరిచారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. భారత్ మీద లేని విషాన్ని కక్కుతున్నారు. అనవసరమైన ఆంక్షలు విధిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఈ క్రమంలో భారత్ తన స్వీయ సాధికారతను సాధించుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే అన్ని దేశాలతో వ్యాపార భాగస్వామ్యాలను మెరుగుపరుచుకుంటు న్నది. ఎగుమతుల విషయంలో స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఇది సహజంగానే అమెరికాకు కంటగింపుగా మారింది. అందువల్లే అమెరికా లేనిపోని కుట్రలను భారత ప్రధాని మీద చేస్తున్నట్టు కనిపి స్తోంది. ఈ క్రమంలో చైనాలో షాంగై సదస్సుకుప్రధానమంత్రి వెళితే.. ఓ గుర్తుతెలియని వ్యక్తి హత్యకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. అయితే దానిని రష్యా, చైనా వ్యూహాత్మకంగా తిప్పి కొట్టాయని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మోడీపై హత్యకు ప్రయత్నించిన ఆ వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అనుమానాస్పదంగా చనిపోయాడు. అతని వద్ద భారీగా నగదు లభ్యమైంది.వాస్తవానికి ఈ విషయాన్ని నరేంద్ర మోడీ నేరుగా చెప్పలేదు. ఈ విషయాన్ని బయట పెట్టడంలో ఆయన అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. సద్దాం హుస్సేన్ లేదా గడాఫీ లాగా అమెరికాపై విమర్శలు చేయలేదు. కేవలం పత్రికల ద్వారానే ఈ వార్తను లీక్ చేయించారు. హత్యాయత్నం జరిగిన మాట వాస్తవం. అయితే రష్యా ప్రయత్నం వల్ల ఇది ఆగిపోయిందని ప్రజలకు తెలిసే మాదిరిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేశారు.మనదేశంలో 1966, 1984 తర్వాత ప్రధానమంత్రి పై జరిగిన మూడవ హత్యాయ త్నం.. ఒకవేళ నరేంద్ర మోడీని చంపడం లేదా తొలగించేందుకు ప్రయత్నాలు గనుక జరిగితే.. దీనికి గనక ప్రతిపక్షం సహాయం చేస్తోందని కేంద్రం కనుక ప్రకటిస్తే.. ఆ తర్వాతి పరిణామాలు అత్యంత దారుణంగా ఉంటాయి. ఒకవేళ గనుక రాహుల్ గాంధీ బడాయి మాటలు మాట్లాడి.. నరేంద్ర మోడీపై దాడి జరిగితే.. ఆ సమయంలో రాహుల్ గాంధీ ద్వేషాన్ని గనక వ్యాప్తి చేస్తే.. అప్పుడు జరిగే పరిణామా ల వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్రంగా ఇబ్బంది పడతారు..రాహుల్ గాంధీకి రక్షణ ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి, ప్రజల ఆగ్రహానికి ఖచ్చితంగా గురవుతారు. ఇది కాంగ్రెస్ పార్టీని పెనం నుంచిపొయ్యిలోకి లాగే ప్రయత్నంలాంటిదే.. అయితే ఈ కుట్ర వెనుక రాహుల్గాంధీ పేరు వినిపించడం లేదు.ఇటీవల అమెరికాకు రాహుల్ గాంధీ వెళ్లారు. ఆయన కొంతమంది వ్యక్తులను కలిశారు. అయితే ఆ వ్యక్తులను అక్కడి డీప్ స్టేట్ కూడా ఇష్టపడకపోవడం విశేషం. అమెరికాలో కూడా రాహుల్ గాంధీకి విశ్వసనీయత లేకపోవడం అత్యంత బాధాకరం. ఇక అమెరికా కూడా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రభుత్వాలను కూల్చింది. హమీద్ కర్జాయ్, మహమ్మద్ యూసఫ్ లాంటి వ్యక్తులను మాత్రమే గద్దెనెక్కించింది. దీనిని బట్టి అమెరికా ప్రణాళిక ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ మన దేశ ప్రజలు ఇలాంటి ఉద్రిక్తతలో సమయమనం పాటించాలి. పుతిన్–మోదీ భేటీ జరిగిన ఆగస్టు 31వ తేదీనే, బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఓ హోటల్లో టెర్రెన్స్ జాన్సన్ అనే ఉన్నత స్థాయి అమెరికన్ అధికారి అనుమానాస్పద స్థితిలో మరణించాడు. ఇతను అమెరికన్ ఆర్మీలో 20 ఏళ్ల అనుభవం ఉన్న, 'స్పెషల్ ఆపరేషన్స్ ఆఫ్ ఆసియా' విభాగానికి చెందిన కీలక వ్యక్తి అని సమాచారం. మోదీపై కుట్రను అమలు చేసే ఆపరేషన్ కోసమే టెర్రెన్స్ జాన్సన్ కొద్ది నెలలుగా ఢాకాలో మకాం వేశాడని, అక్కడి నుంచి కొందరు తీవ్రవాదులను భారత్లోకి పంపేందుకు సిద్ధం చేశాడని ఈ విశ్లేషణలు ఆరోపిస్తున్నాయి. అయితే ఎలాంటి పోస్ట్మార్టం నిర్వహించకుండా, ఈ మరణాన్ని 'సహజ మరణం'గా చిత్రీకరించి, అమెరికా అధికారులు అతని మృతదేహాన్ని హడావుడిగా తరలించడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పుతిన్ నుండి అందిన పక్కా సమాచారంతో భారత 'రా' లేదా రష్యా ఇంటెలిజెన్స్ ఏజెంట్లు రంగంలోకి దిగి, అసలు కుట్ర అమలు కాకముందే ఢాకాలోని అమెరికన్ అధికారిని 'ఎలిమినేట్' చేసి ఉండవచ్చని గట్టిగా ప్రచారంజరుగుతోంది. సమ్మిట్ ముగించుకుని భారత్ వచ్చిన తర్వాత, ప్రధాని మోదీ తీవ్రవాదంపై మాట్లాడుతూ.. "కొన్ని దేశాలు తీవ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. వారే అసలైన తీవ్రవాదులు" అని వ్యాఖ్యానించడం ఈ సంఘటనలకు బలం చేకూరుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన తర్వాతే ప్రధాని మోదీ, డొనాల్డ్ ట్రంప్తో భేటీని కూడా రద్దు చేసుకున్నారని గుర్తుచేస్తున్నారు. అయితే ఈ సంచలనాత్మక కథనాలను భారత్, రష్యా, అమెరికా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు అధికారికంగా ధృవీకరించలేదు. ఇవి కేవలం వెరిఫైడ్ సోర్సులు లేని జియో–పొలిటికల్ థియరీలు మాత్రమేనని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారుదేశంలో అరాచకం సృష్టించకుండా ఉండాలి.. ఇప్పుడు ఇక చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్ తన వ్యతిరేకుల మీద యుద్ధాన్ని మొదలుపెట్టాడు. ఏకంగా చంపడాన్ని కూడా ప్రారంభించాడు. తనపై హత్యాయత్నం జరిగిన తర్వాత.. దానికి పాల్పడిన వ్యక్తి బంగ్లాదేశ్లో అత్యంత అవమానకరంగా చనిపోయాడు.

## శునకాల స్వైరవిహారం..
# ప్రజలు హడల్!



**ఎల్లారెడ్డిపేట,తెలంగాణ దిశ :** మండల కేంద్రంలో శునకాలు గుంపులుగా తిరుగుతూ హడలెత్తిస్తున్నాయి. దీంతో రోడ్లపై తిరగాలంటేనే ప్రజలు, ప్రయాణికు లు భయపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిసాన్ దాస్ పేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రోడ్డుపై కుక్కలు గుంపులు గుంపులుగా ఉండి వాహనాల రాకపోకలకు, పాదాచారులకు ఇబ్బందిగా మారాయి. మటన్, చికెన్ దుకాణాలు, ఫంక్షన్ హాల్ల వద్ద కుక్కల బెడద మరింత తీవ్రంగా ఉందని కిసాన్ దాస్ పేట, స్థానికులు వాపోతున్నారు. గతంలో కుక్కలు కాటు వేసి ఆస్పత్రి పాలైన ఘటనలు చాలా ఉన్నాయి. వాహనదారులు కుక్కల నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాల వేగం పెంచి ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. గ్రామం లో కుక్కల బెడద లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎల్లారెడ్డిపేట, కిషన్ దాస్ పేట, ప్రజలు, మండల అధికారు లను గ్రామ పంచాయతీ ఈవోను కోరుతున్నారు.

## మహిళల చిన్న చిన్న కోరికలు తీరుస్తున్న ఫ్రీబస్ స్కీమ్..



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణలో ప్రవేశపెట్టిన ఉచిత బస్ పథకం మహాలక్ష్మి వల్ల మహిళల చిన్న చిన్న కోరికలు తీరుతున్నాయంటూ ఓ నెటిజన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. వంశీ అనే నెటిజన్ ఈ పోస్ట్ షేర్ చేయగా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. పోస్టులో.. ఓ మహిళ హైదరాబాద్ నుండి కరీంనగర్ కు తన స్నేహితురాలి వివాహానికి వెళ్లిందని తెలిపాడు. అయితే తాను రూ.500 గిఫ్ట్ పెట్టాల ని భావించగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం దక్కడంతో టికెట్ డబ్బులు రూ.575 సేఫ్ అయ్యాయని దీంతో రూ.1000తో స్నేహితురాలికి గిఫ్ట్ ఇచ్చినట్టు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా దాచుకున్న డబ్బును మహిళలు మహిళలు ఏమీ నల్లధనంలా స్విస్ బ్యాంకులకు తరలించరని తెలిపారు.దాచుకున్న డబ్బుమరో రూపంలో ఖర్చు చేస్తారని పేర్కొన్నారు. ఆ డబ్బుతో ఏమీ కోటీశ్వరులు అవ్వరని కానీ వారి చిన్నచిన్న కోరికలు తీర్చుకోగలరని తెలిపారు. అంతే కాకుండా ఈ పథకం ద్వారా ఆర్టీసీని కాపాడుకోగలం అని చెప్పారు. పథకం ద్వారా ఆర్టీసీకి ప్రభుత్వం నేరుగా డబ్బు చెల్లిస్తుందని పేర్కొన్నా రు. మహిళా సాధికారతకు పాటుపడుతూ ఆర్టీసీని కాపాడుతున్నం దుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్..

**జమ్మికుంట,తెలంగాణ దిశ :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో పేదింటి వారి సొంతింటి కళ నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణ పరిధిలోని 11వ వార్డు మోత్కులగూడెంలో ఎడ్ల సునీత–సంపత్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంత రం ఆయన మాట్లాడుతూ పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని తె(భారాస) పార్టీ ఇళ్ల విషయంలో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని,వారు చేయలేని పనిని తాము అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లలోనే నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున ప్రభుత్వం కేటాయించిందని, దాంట్లో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలోని మిగతావి కూడా బేస్మెంట్, స్లాబ్ లెవల్ వరకు పూర్తి అయ్యాయని వాటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు.


# సొంత జిల్లాపై ఫుల్ ఫోకస్

**తిరుపతి,తెలంగాణ దిశ :** మ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంతర్గత సంక్షోభంలో కూరుకుపోయాయి. అధికారంలోకి వచ్చి నెలలు గడిచినా, స్థానిక నాయకత్వం కొరవడడం, ముఖ్యంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం పార్టీ క్యాడర్ను కలవరానికి గురిచేస్తోంది. తంబళ్లపల్లి, తిరుపతి, సత్యవేడు, పుంగనూరు? ఇలా ప్రతి నియోజకవర్గంలోనూ ఇన్ఛార్జ్ల పనితీరుపై క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట. అధికారం ఉన్నా తమను తాము రక్షించుకోలేని స్థితిలో ఉన్నామంటూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఈ నేపథ్యంలో జిల్లాలో పార్టీని మళ్లీ గాడిలో పెట్టేందుకు అధినేత చంద్రబాబు ఏ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటారనే దానిపైనే ఉమ్మడి చిత్తూరు భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇన్ఛార్జ్ల నియామకం, పనితీరపై అసంతృప్తి:. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో తీవ్రమైన నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ఇన్ఛార్జ్ల నియామకం, వారి పనితీరుపై పార్టీ క్యాడర్ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నదట. నాలుగు కీలక నియోజకవర్గాల్లో పరిస్థితి 'చుక్కాని లేని నావ' వలె మారిందట. ఈ సంక్షోభానికి ప్రధాన కారణం, ఇతర పార్టీల నుంచి అరువు తెచ్చుకున్న నేతలకు కీలక పదవులు ఇవ్వడం, వారు లోకల్ నాయకులను విస్మరించి, తమ సొంత కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వడమేనని క్యాడర్ ఆరోపిస్తోంది. శంకర్ యాదవ్, దొరస్వామి నాయుడు ప్రయత్నాలు:. తంబళ్లపల్లి నియోజకవర్గంలో పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. గత ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరి టికెట్ పొందిన జయచంద్రారెడ్డి ఇటీవలే నకిలీ మద్యం వ్యవహారంలో చిక్కుకోవడంతో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆయన పార్టీలో చేరిన సమయంలోనే స్థానిక క్యాడర్ తీవ్రంగా వ్యతిరేకించినా, కడప జిల్లాకు చెందిన కొందరు నేతల సహకారంతో టికెట్ సంపాదించారట. గత 16 నెలలుగా ఆయన పార్టీ శ్రేణులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇన్ఛార్జ్ నియామకం కంటే, సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని స్థానిక క్యాడర్ పట్టుబడుతోందట. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి తిరిగి వస్తారని ప్రచారం జరుగుతున్నా, గతంలో ఆయన చంద్రబాబుపై చేసిన విమర్శల కారణంగా టీడీపీ కార్యకర్తలు అంతగా ఇంట్రెస్ట్ చూపట్లేదట. మరోవైపు, శంకర్ యాదవ్, తెలుగు యువత నాయకుడు కట్టా దొరస్వామి నాయుడు ఇన్ఛార్జ్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండగా, క్యాడర్ మాత్రం ద్విసభ్య కమిటీ ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లాలని కోరుకుంటోందట. త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్:. తిరుపతి నియోజకవర్గంలో కూడా ఇదే విధమైన నాయకత్వ శూన్యత నెలకొని ఉందట. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ఇన్ఛార్జ్గా ఉన్నప్పటికీ, ఆమెకు సహకరించే నాయకత్వం లేకపోవడంతో ఆమె ప్రయత్నాలు ఫలించడం లేదు. చాలామంది నాయకులు ఇన్ఛార్జ్ పదవి కోసం ప్రయత్నించి, ఆశలు వదులుకుని సైలెంట్ అయ్యారు. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే ఉండటం, అధిక సంఖ్యలో వైసీపీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు జనసేన వైపు మొగ్గు చూపడం పార్టీని బలహీనపరుస్తోంది. దీనికి తోడు, నగర పాలక సంస్థలో అవినీతి, దందాలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు అల్లాడుతున్నారు, ఫలితంగా టీడీపీ క్యాడర్ తీవ్రమైన మానసిక క్షోభకు లోనవుతోందట. ఈ పరిస్థితుల దృష్ట్యా, క్యాడర్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తోందట. జె.బి. శ్రీనివాస్, మబ్బు నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేస్తే మూడు బలమైన సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించి, పార్టీ బలోపేతం అవుతుందని వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ ఇన్ఛార్జ్ల నియామకంలో కూడా బలహీనులను పెట్టారనే విమర్శలున్నాయి. సత్యవేడులో కన్వీనర్గా



శ్రీపతి బాబు తొలగింపు:. సత్యవేడులో పరిస్థితి మరింత విచిత్రంగా ఉంది. ఎన్నికల ముందు వైసీపీ నుంచి వచ్చి, అందరి వ్యతిరేకత మధ్య విజయం సాధించిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలం తర్వాత జరిగిన పరిణామాలతో ఇరుక్కుపోయారు. ముఖ్యంగా గ్రావెల్ మాఫియా చేసిన కుట్ర, ఓ మహిళా టీడీపీ నాయకురాలితో ఆయన వీడియో బయటకి రావడం వంటి వాటితో పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత శ్రీపతి బాబును కన్వీనర్గా నియమించినప్పటికీ, అధిష్టానం ఆయన్ను తొలగించి కాంట్రాక్టర్ శంకర్ రెడ్డిని ప్రోగ్రామ్ కన్వీనర్గా నియమించింది.. ఆయనే ఇన్ఛార్జ్గా చెప్పుకుంటున్నారు. శంకర్ రెడ్డి పార్టీలో చేరిన వెంటనే తన సామాజిక వర్గాన్ని మొత్తం పార్టీలోకి చేర్చి, వారికి అన్ని వ్యవహారాలు అప్పగించడంతో స్థానిక టీడీపీ క్యాడర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. తాజాగా, ఓ దేవాలయం ధర్మకర్తల నియామకంలో వివాదస్పద మాజీ టీటీడీ బోర్డు మెంబర్ శేఖర్ రెడ్డి అనుచరుడికి అవకాశం కల్పించడం, అనేక కేసులు ఉన్న వ్యక్తిని చైర్మన్గా నియమించడం మరింత వివాదాన్ని రేపింది. ఇక్కడ కూడా తంబళ్లపల్లి మాదిరిగానే భవిష్యత్తులో పార్టీకి నష్టం చేకూర్చవచ్చని క్యాడర్ ఆందోళన చెందుతోంది. కోల్డ్ స్టోరేజ్లో పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం:. ప్రతిష్టాత్మకమైన పుంగనూరు నియోజకవర్గం లోనూ ఇదే సమస్య తలెత్తింది. ఇన్ఛార్జ్ అయిన చల్లా బాబు రెడ్డి చుట్టూ ఉన్న కోటరీతో స్థానిక కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. గతంలో పార్టీ కోసం నష్టపోయిన, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా, ఆయన కోటరీ తమను ఇబ్బంది పెడుతోందని, ముఖ్యంగా వైసీపీలో తమపై దాడులు చేసిన వారికి అండగా నిలుస్తోందని ఆరోపణలు వచ్చాయి. గతంలో రామకృష్ణ అనే టీడీపీ కార్యకర్త హత్యను కూడా దీనికి నిదర్శనంగా చూపుతున్నారు. అధికారం చేతికి వచ్చినా, కార్యకర్తలు తమ అధికార దర్పం చూపించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని తెలుస్తోంది. పార్లమెంటరీ అధ్యక్షుల నియామకం కూడా కోల్డ్ స్టోరేజ్లో ఉండిపోయింది. మొత్తం మీద, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి మంత్రి ప్రాతినిధ్యం లేకపోవడం, సీనియర్ నాయకులు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వంటి పరిస్థితుల్లో, కొత్త ఇన్ఛార్జ్లు, అధ్యక్షుల నియామకం తర్వాత అయినా తమను పట్టించుకునే వారు ఉంటారని కార్యకర్తలు ఆశగా ఎదురుచూస్తున్నారు

## టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు డీలక్స్ బస్సు



**మహబూబాబాద్,తెలంగాణ దిశ :** మహబూబాబాద్ డిపో నుండి తేదీ 16/11/2025 రోజున టీజీఎస్ఆర్టిసి సంస్థ ప్రవేశపెట్టిన యాత్ర టూర్ ప్యాకేజీ లో భాగంగా మహబూబాబాద్ డిపో నుండి పంచారామాలు కు 40 సీట్ల డీలక్స్ బస్సు 16/11/2025.రాత్రి 11 గంటలకు వెళ్ళుటకు సిద్ధంగా ఉంటుంది ఈ బస్సు16/11/2025 రోజున పంచారామా లకు (అమరావతి భీమవరం పాలకొల్లు ద్రాక్షారామం సామర్లకోట)చేరుకుని 18/11/25 రోజున తిరిగి మహబూబాబాద్ చేరుకుంటుంది. అందుకుగాను. ఒక్కొక్కరికి పెద్దలకు:1700/.పిల్లలకు 900/ రూపాయలు చార్జీల నిమిత్తముఅవుతుం దని.బుకింగ్ కొరకు.ఎమ్మార.రెడ్డి 7396210102 ఎండి.నబి 9948214022 బుకింగ్ ఇంచార్జ్ అను నెంబర్కు ఫోన్ పే మరియు డైరెక్ట్ గా కూడా కలిసి సీట్లు బుక్ చేసుకోవ చ్చునని ఆయన తెలిపారు.లిఇట్టి టూరు ప్యాకేజీలలో భోజన, వసతులు మీరే భరిం చవలెను.ఇట్టి సదా అవకాశాన్ని మహబూబాబాద్ పరిసర ప్రజలు వినియోగించుకొని పంచారామాల పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని ఆర్టీసీ ప్రవేశపెట్టిన కార్యక్రమంలో భాగ్యశ్రమం కావాలని డిపో మేనేజర్ ప్రకటన తెలపడం జరిగింది

**CHANGE OF NAME**

I, BALLARPU SAMYUKTHA VALLIKA, daughter of BALLARAPU RAJA AMBEDKAR, residing at H.No. 6-39A, Sri Ram Nagar, Anu puram Colony, ECIL post, Kapra (M), Medichal-Malkajgiri (D), Hyd-500 062. hereby declare that I have changed my name from BALLARPU SAMYUKTHA VALLIKA to BALLARAPU SAMYUKTHA VALLIKA with effect from 11/11/2025. Henceforth, I shall be known and called as BALLARAPU SAMYUKTHA VALLIKA for all official and personal purposes.

**CHANGE OF NAME**

I, M Gopinath residing at H.No. 1-9-350, Kushaiguda, ECIL (P), Kapra (M), Medchal Malkajgiri (D), Hyd - 500 062, hereby declare that my son's name has been wrongly entered in his Aadhaar Card as Mandala Sai Charan instead of his correct name MANDALA SAI CHARAN GOUD. The correct name of my son is MANDALA SAI CHARAN GOUD."

Sd/-
(M GOPINATH)
F/o MANDALA SAI CHARAN GOUD.

# చల్లులారగిద్దాం!







ఒకప్పుడు మన పెద్దలు అల్పాహారానికి బదులు చల్దినే తినేవాళ్లు. శ్రీకృష్ణుడు గోపబాలురతో కలిసి చలువ అన్నం, ఇతర పదార్థాలను తినే ఘట్టం 'చల్దులారగించుట' పేరిట పాఠ్యపుస్తకాల్లో చేరింది. నిన్నటి అన్నాన్ని పెరుగు తదితర పదార్థాలతో కలిపి తినేందుకు సిద్ధం చేస్తే దాన్నే చల్ది అన్నం, చద్ది అన్నం అంటాం. మన దగ్గరే కాదు, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఒడిశా ప్రాంతాల్లోనూ దీన్ని చేసుకుంటారు. అయితే చేసే విధానాల్లో కొద్ది కొద్ది తేడాలున్నాయి. ఎలా చేసినా సరే, శరీరాన్ని చల్లబరిచి, సత్తువనిచ్చే చల్ది అన్నం వేసవిలో అమిత ఆరోగ్య ప్రదాయినిగా పని చేస్తుంది. ప్రొబయాటిక్ లక్షణాలూ పుష్కలంగా ఉన్న ఈ తరహా అన్నాలు ఇప్పుడు కార్పొరేట్ డైట్‌లోనూ భాగమైపోయాయి. మరి మండుటెండల్లో మల్లెపువ్వులా చల్లగా ఉండేందుకు మనమూ ఈ అన్నాలను చేసుకుని తిందామా!

1 చద్దన్నం: తెలుగు రాష్ట్రాల్లో చద్దన్నం లేదా గంజి అన్నంగా పిలిచే ఇది అచ్చమైన ప్రొ బయాటిక్ ఆహారం. కడుపులో ఉండే మంచి బ్యాక్టీరియాకు మేలు చేయడమే కాకుండా, శరీరానికి చలవ చేసే స్వభావం కలిగి ఉంటుంది. ఎప్పుడు తిన్నా బలవర్ధకమే అయిన ఈ ఆహారం ఎండకాలం పొద్దునపూట తినడం మరింత శ్రేయస్కరం.

ఎలా చేయాలి?: రాత్రి మిగిలిన అన్నం ఒక గిన్నెలో (మట్టిముంత అయితే మరీ మంచిది) తీసుకుని గడ్డలు లేకుండా మెత్తగా కలపాలి. తర్వాత ఓ మోస్తరు గిన్నె అన్నానికి ఒక పెద్ద గ్లాసుడు నీళ్లను తీసుకుని అందులో పోయాలి. కొందరు ఇక్కడ వేడినీటిని పోస్తారు. ఏదైనా ఫర్వాలేదు. అంతే మోతాదులో అంటే దాదాపు అన్నం మునిగేలా కాచిన పాలు పోయాలి. ఇవి కాస్త గోరువెచ్చగా అనిపించినప్పుడు ఓ స్పూను పెరుగును వేసి కలియబెట్టాలి. కాస్త పెద్ద ముక్కలుగా తరుక్కున్న ఉల్లిపాయలు, కడిగిన పచ్చిమిరపకాయలు కూడా అందులో వేసి మూతబెట్టాలి. తెల్లవారాక అన్నాన్ని బాగా కలిపి, కాస్త ఉప్పు జోడించి, ఏదైనా ఊరగాయ నంచుకుని తింటే ఆహా.. అమృతం అనిపించేలాంటి రుచి వస్తుంది.

2 తరవాణి: తెలుగు రాష్ట్రాల్లో మరో సుప్రసిద్ధ చల్ది అన్నం తరవాణి. ఇది ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో చేస్తారు. పకాలన్నం అని కూడా పిలుస్తారు. ఎండవేళ శరీరానికి చలవ చేయడమే కాదు, ఎంతో బలాన్నీ ఇస్తుంది. ఉగాది రోజు కుండలాంటి మట్టిగిన్నె లేదా కాస్త పెద్దముంత కొని శ్రీరామ నవమి రోజున తరవాణి తయారీ ప్రారంభిస్తారు. జూన్‌లో బాగా వానలు పడే వరకూ ఇది కొనసాగుతుంది. ఆ రోజు కుదరకపోతే మరో మంచిరోజు చూసుకుని, నీళ్లలో నానబెట్టి తుడిచి పెట్టుకున్న కుండకు పసుపురాసి బొట్టు పెట్టి మొదలుపెడతారు.

తయారీ విధానం: ముందుగా ఒక గిన్నెడు గంజి ఒంపి పక్కకు పెట్టుకోవాలి. దాన్ని కుండలో పోసి, చల్లారిన అన్నం అందులో వేసుకొని మూత పెట్టుకోవాలి. ఈ కుండను గాలి తగిలే శుభ్రమైన ప్రదేశంలో ఉంచాలి. దీన్ని ఇలా మూడు రోజులపాటు వదిలేయాలి. అప్పుడు మూత తీసి చూస్తే పులిసిన ద్రవం ఉంటుంది అదే తరవాణి, అందులో ఉండే అన్నాన్ని తరవణ్ణం అని పిలుస్తారు. ఇందులో ప్రొ బయాటిక్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా మూడు రోజుల తర్వాత పై తేటను ఒంపుకుని అందులో కాస్త మజ్జిగ, ఉప్పు, దబ్బాకులు వేసి వేసవి పానీయంలా తాగుతారు. వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది ఇది. ఈ పులిసిన అనాన్ని ఉప్పు, పచ్చడి, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయల ఆదరువుతో అల్పాహారంగా తీసుకుంటారు. అయితే ఈ కుండలోని పదార్థం వాడుకున్నాక చివర్లో కొంత మిగుల్చుతారు. అందులోనే ఆ రోజు వంపిన గంజి, మిగిలిన అన్నం వేస్తారు. అలా వారం, పది రోజులపాటు కొనసాగిస్తారు. తర్వాతే కుండ ఖాళీ చేసి బియ్యప్పిండిలాంటి వాటితో శుభ్రం చేసి, మళ్లీ గంజి అన్నం వేయడం మొదలు పెడతారు. అయితే తొలిరోజు వేసిన అన్నం చివరిరోజు దాకా పాడవకపోవడం ఇందులోని ప్రత్యేకత. కుండకడిగే రోజు అందులోని పదార్థాన్ని కాస్త పక్కకు పెట్టి, కడిగిన కుండలో దాన్ని వేసి, మళ్లీ ఆ రోజు గంజి, అన్నం కలుపుతారు.

3 నీరాహారం: చద్దన్నం తరహాలోనే తమిళనాడు, కేరళ ప్రాంతంలో నీరాహారంను చేసుకుంటారు. అయితే ఇది మన అన్నంలా ఘనపదార్థంలా కాకుండా జావ తరహాలో ఉంటుంది.

దీన్ని బియ్యం లేదా జొన్నలతో చేస్తారు.మనలాగే బాగా వేడి ఉండే ఆ రాష్ట్రాల్లోనూ చలవ కోసం ఇలాంటి ఆహారాన్ని తీసుకుంటారు.అల్సర్లను తగ్గించే స్వభావం దీనికి ఉంటుందట. నిశీనీర్, పులిచాతన్ని, సొరుతన్నిలాంటి రకరకాల పేర్లతో పిలుస్తారు.

ఎలా చేస్తారంటే?: కొద్దిగా అనాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని, అది మునిగేలా నీళ్లు పోసి మూతబెట్టి రాత్రంతా వదిలేయాలి. ఉదయం అయ్యాక నీళ్లలో ఉన్నఅన్నాన్ని మెత్తగా మెదిపి,సన్నగాతరిగిన కొత్తిమీర, కరివేపాకు, పచ్చిమిరపకాయలు, ఉల్లిగడ్డ ముక్కలు వేయాలి. కాస్త ఉప్పు కూడా వేసి, కొద్దిగా నీళ్లు పోసి చిలికిన పెరుగు లేదా చిక్కటి మజ్జిగను కూడా జోడించాలి. ఇప్పుడు పదార్థాలన్నీ అన్నానికి పట్టేలా చేతితో నలుపుతూ కలపాలి. పల్చగా ద్రవ రూపంలో ఉండే ఈ నీరాగా(హా)రాన్ని గ్లాసుల్లో పోసుకుని పొద్దునపూట తాగుతారు.

4 రైస్ కంజి: వేసవి తాపాన్ని తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసే మరో రకం చల్ది అన్నం రైస్ కంజి. దీన్ని ఎక్కువగా కేరళలో చేసుకుంటారు. ఒడిశా, తమిళనాడుల్లో కూడా ఇదే పేరుతో దాదాపు ఇదే తరహా చల్ది అన్నాన్ని తయారు చేసుకుని తింటుంటారు. ఇది అజీర్తి, ఎసిడిటీలాంటి వాటిని తగ్గించి కడుపులోని హానికారక పదార్థాలను బయటికి పంపించేందుకు సాయపడుతుంది.

చేస్తారిలా..: ముందురోజు మధ్యాహ్నం వండి పెట్టుకున్న అన్నాన్ని ఓ పెద్ద కప్పెడు.. మట్టిపాత్రలోకి తీసుకోవాలి. తర్వాత అందులో ఓ కప్పు మంచినీళ్లు పోయాలి. రాత్రంతా%ొ% అంటే ఎనిమిది నుంచి పదిగంటల పాటు ఇలా వదిలేయాలి. ఈ సమయంలో అన్నం దాదాపు మొత్తం నీళ్లను పీల్చుకుంటుంది. ఇప్పుడు మట్టిపాత్రలో ఉన్న ఈ పదార్థాన్ని మిక్సీలో వేసి మరీ పేస్ట్ కాకుండా తిప్పాలి. దాన్ని మరో గిన్నెలోకి మార్చుకుని కాస్త ఉప్పు,

ఓ అరకప్పు గట్టి పెరుగు కలుపుకోవాలి. పొయ్యి మీద చిన్న మూకుడు పెట్టుకుని, కొద్దిగా కొబ్బరినూనె వేసి పోపు గింజలు చిటపటలాడాక, కాస్త ఇంగువ వేయాలి. అందులోనే సన్నగా తరిగిన కరివేపాకు, కొత్తిమీర, ఉల్లిగడ్డలు, పచ్చిమిరపకాయలు వేసి తురిమిన అల్లాన్ని జోడించాలి. రవ్వంత ఉప్పు కూడా వేశాక%ొ% ఈ పోపును ఇందాక మిక్సీ పట్టి పెట్టుకున్న మిశ్రమానికి కలుపుకొంటే రైస్ కంజీ సిద్ధమైనట్టే. ఆరు నెలల పిల్లలు మొదలు తొంభై ఏండ్ల పెద్దల దాకా ఎవరైనా దీన్ని హాయిగా తినొచ్చు. అల్పాహారంగానే కాదు, కొందరు మధ్యాహ్నం పూటా ఓ పట్టు పడతారు.

# పొట్టను పట్టించుకుందాం



మన శరీరాలకు పోషణ మనం తినే ఆహారం నుంచే లభిస్తుంది. శరీరం బాగుండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. దురదృష్టవశాత్తూ ఇప్పుడు చాలామంది జంక్ ఫుడ్, రిఫైన్డ్ పిండి, చక్కెరలు, ఉప్పు, రసాయనాలు, ప్రిజర్వేటివ్‌లు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటున్నారు. ఇలాంటి ఆహారాలు జీర్ణ సమస్యలతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలకు బాటలు వేస్తాయి. అంతేకాదు మసాలా, వేపుడు ఆహారాలు కూడా పొట్టలో అసౌకర్యం కలుగజేస్తాయి. కాబట్టి, పొట్టకు మేలు చేసే ఆహారాన్ని మన భోజనంలో భాగం చేసుకోవాలి.

యోగర్ట్: పొట్ట ఆరోగ్యానికి యోగర్ట్ మంచి ఆహారం. రోజూ యోగర్ట్ తీసుకోవడంవల్ల జీర్ణ సమస్యలనుఅధిగమించవచ్చు. ఉదయం వేళలో, మధ్యాహ్నం భోజన సమయంలో యోగర్ట్ తీసుకోవడం మంచిది.

హోల్ గ్రెయిన్స్: ముతక ధాన్యాలు (హోల్‌గ్రెయిన్స్) పొట్టకు మేలుచేసేవిగా పరిగణిస్తారు. గోధుమలు, ఓట్స్, బియ్యం, ఇతర హోల్‌గ్రేన్స్ నుంచి ఆహారం తీసుకోవాలి. ఇవి పొట్టకు మంచివి. వీటిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది.

అరటిపండు: బాగా మాగిన అరటిపండు పొట్టకు ఎంతో మేలుచేస్తుంది. ఇందులో పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం వల్ల అరుగుదల మెరుగుపడుతుంది. ఎన్నో పొట్ట సమస్యలు కూడా పారిపోతాయి.

అరటిపండు తినడం పొట్టకు సంబంధించిన గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలను తగ్గిస్తుంది. పొప్పడిపండు: పొప్పడిపండు అరుగుదలకు సహాయకారిగా ఉంటుంది. పొట్టను శుభ్రం చేసే పోషకాలకు ఇది గని. అలా పొప్పడిపండు మలబద్ధకాన్ని నివారిస్తుంది. అరుగుదల మొదలుకుని గుండెలో మంట, అజీర్తి తదితర సమస్యలను దూరం చేస్తుంది. అల్లం: అల్లాన్ని పొట్టకు మేలుచేసేదిగా పరిగణిస్తారు. వికారం, కడుపునొప్పితో బాధపడుతున్నవాళ్లకు అల్లం మంచిది. రోజువారీగా భోజనంలో ఏదో విధంగా అల్లాన్ని చేర్చుకోవడం మంచిది.

# వేప పండ్ల గురించి ఈ నిజాలు తెలుసా..?

**ప్రకృతి మనకు అందించిన ఆరోగ్య ప్రదాయిని ఇవి..!**



వేప చెట్టు లేని ఊరిలో అసలు ఉండకూడదు.. అని మన పూర్వీకులు చెబుతుండేవారు. ఎందుకంటే ఆయుర్వేద ప్రకారం వేప అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఈ చెట్టులోని ప్రతి భాగం మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకనే మన పెద్దలు వేప చెట్టు గురించి అంత గొప్పగా చెబుతుండేవారు. వేప చెట్టుకు చెందిన ఆకులు, బెరడు, పువ్వులు.. ఇలా అన్నీ ఉపయోగకరమే. అలాగే వేప పండ్లు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. వేప పండ్ల నుంచి నూనెను తీసి ఉపయోగిస్తుంటారు. వేప పండ్లను కొందరు ఎండబెట్టి డ్రై ఫ్రూట్స్ రూపంలో తింటారు. వే పండ్లను నేరుగా తింటే చేదుగా ఉంటాయి. కనుక వాటిని ఎండ బెట్టి తినవచ్చు. వేప పండ్లను తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

నులి పురుగుల సమస్యకు..: వేప పండ్లలో యాంటీ వార్మ్ గుణాలు ఉంటాయి. అంటే పొట్టలో నులి పురుగులు ఉన్నవారు ఈ పండ్లను తింటే ఆ పురుగులు నశిస్తాయి. వేప పండ్లలో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను చంపేస్తాయి. దీంతో నులి పురుగుల సమస్య నుంచి బయట పడవచ్చు. పెద్దలకే కాదు ఈ చిట్కా పిల్లలకు కూడా మేలు చేస్తుంది. వేప పండ్లలో యాంటీ మలేరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తీసుకుంటే మలేరియా నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ పండ్లలో ఉండే సమ్మేళనాలు మలేరియాకు కారణం అయ్యే క్రిములను చంపేస్తాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. వేప పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే నొప్పులు, వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.


చర్మ సమస్యలకు..: వేప పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలపై పడే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలు సురక్షితంగా ఉంటాయి.క్యాన్సర్, గుండె జబ్బులవంటి ప్రాణాంతకవ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. వేప పండ్ల గుజ్జును రాస్తుంటే ఎలాంటి చర్మ సమస్యలు అయినా ఇట్టే తగ్గిపోతాయి. గజ్జి, తామరతోపాటు చర్మంపై వచ్చే దురదలు, దద్దుర్లు తగ్గిపోతాయి. వేప పండ్లలో యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. వేప పండ్లు అందుబాటులో లేకపోతే వాటి నుంచి తీసిన నూనెను కూడా చర్మ సమస్యలను తగ్గించేందుకు ఉపయోగించవచ్చు.

జీర్ణ వ్యవస్థకు..: వేప పండ్లను తింటుంటే జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు జరుగుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది.

మలబద్దకం నుంచి బయటపడతారు. గ్యాస్,అసిడిటీ, కడుపుఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం శుభ్రంగా మారుతుంది. రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు వేప పండ్లలో ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది. వేప పండ్లను రోజూ తింటుంటే రక్తంశుద్ధి అవుతుంది.దీంతో రక్త సంబంధ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. వేప పండ్లలో సహజసిద్ధ మైన ఇన్‌సెక్టిసైడల్ గుణాలు ఉంటాయి. అంటే ఈ పండ్ల ద్వారా పురుగులు, క్రిమి కీటకాలను నాశనం చేయవచ్చు. ముఖ్యంగా వ్యవసాయం చేసేవారికి ఈ పండ్లు సహజసిద్ధమైన ఎరువుగా, పోషక పదార్థంగా ఉపయోగ పడతాయి. దీంతో పంటను నాశనం చేసే పురుగులు, క్రిమికీటకాలు నశిస్తాయి. అలాగే పంటకు పోషణ లభించి దిగుబడి ఎక్కువగా వస్తుంది. ఇలా వేప పండ్లతో అనేక లాభాలను పొందవచ్చు.

# మన చుట్టూ పరిసరాల్లోనే కనిపించే పువ్వులు ఇవి..

**విడిచిపెట్టకుండా తెచ్చి వాడండి.. ఎందుకంటే..?**



చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా నీలి రంగులో ఉండే ఈ పువ్వులను మీరు గమనించారా..? ఇవి మన చుట్టూ పరిసరాల్లోనే కనిపిస్తుంటాయి. శంఖపుష్పి అనే తీగ జాతికి చెందిన మొక్కకు ఈ పువ్వులు పూస్తాయి. ఈ పువ్వులు తెలుపు లేదా నీలి రంగులో ఉంటాయి. అయినప్పటికీ నీలి రంగు పువ్వులతోనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. ఆయుర్వేదంలో పలు రకాల ఔషధాలను తయారు చేయడంతోపాటు పలు వ్యాధులను నయం చేసేందుకు శంఖపుష్పి మొక్కను ఉపయోగిస్తుంటారు. ఈ మొక్కకు చెందిన తీగ, వేర్లు, ఆకులు కూడా ఉపయోగకరమే. అయితే సాధారణంగా ఈ మొక్కకు పూసే నీలి రంగు పువ్వులనే అధికంగా ఉపయోగిస్తుంటారు. ఈ పువ్వుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి.

మెదడుకు టానిక్..: శంఖపుష్పి పువ్వులను వాడడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఏకాగ్రతగా పనిచేస్తారు. ఏదైనా అంశంపై ఎక్కువగా దృష్టి పెట్టగలుగుతారు. దీంతో ఆలోచనా శక్తి పెరుగుతుంది. పనిచేసే విషయాల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. మెదడు వికాసం చెంది యాక్టివ్‌గా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. బద్ధకం పోతుంది. ఎల్లప్పుడూ ఉత్సాహంగా కనిపిస్తారు. మానసిక శక్తి పెరుగుతుంది. మానసికంగా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్‌తో బాధపడుతున్నవారికి ఈ పువ్వులు చక్కని ఔథషంలా పనిచేస్తాయి. మానసికంగా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటారు. శంఖపుష్పి మెదడుకు టానిక్‌లా పనిచేస్తుంది. మెదడు కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో మతిమరుపు రాకుండా చూసుకోవచ్చు.

గాఢ నిద్ర కోసం..: శంఖపుష్పి పువ్వులను వాడితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మరుసటి రోజు ఉదయం ఉత్సాహంగా నిద్ర లేస్తారు. ఈ పువ్వుల్లో బయో యాక్టివ్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. శంఖపుష్పి పువ్వుల్లో హైపో లిపిడెమిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పువ్వులను వాడితే శరీరంలోని కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

ఎలా వాడాలి..?: శంఖపుష్పి పువ్వుల్లో ఇమ్యునో మాడ్యులేటరీ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి. శంఖపుష్పిని వాడడం వల్ల జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఇలా ఈ పువ్వులతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే ఈ పువ్వులను ఎలా వాడాలంటే.. నాలుగైదు శంఖపుష్పి పువ్వులను తీసుకుని నీటిలో వేసి మరిగించి అనంతరం వడకట్టాలి. ఈ నీళ్లు గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగేయాలి. ఈ విధంగా శంఖపుష్పి పువ్వులను వాడుతుంటే ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు.

# గౌట్‌కు మందు కాకరకాయ



ప్రస్తుతం మనదేశంలో చాలామంది యూరిక్ ఆమ్లం సమస్యతో బాధపడుతున్నారు. మన శరీరంలో ప్యూరిన్ అనే మూలకం విచ్ఛిన్నం వల్ల యూరిక్ ఆమ్లం తయారవుతుంది. ఇది రక్తం ద్వారా కిడ్నీలకు చేరుతుంది. మూత్రం ద్వారా బయటికి వెళ్లిపోతుంది. అయితే, యూరిక్ ఆమ్లం మూత్రంలో బయటికి వెళ్లనప్పుడు శరీరంలో దాని పరిమాణం పెరుగుతూ వస్తుంది. దీనివల్ల కీళ్లనొప్పులు వస్తాయి. లేవడం, కూర్చోవడం కష్టమైపోతుంది. దీన్నే గౌట్ అని పిలుస్తారు. యూరిక్ ఆమ్లం పేరుకోవడం వల్ల గుండెజబ్బులు, అధిక రక్తపోటు, కిడ్నీలో రాళ్లు, ఆర్థరైటిస్ లాంటి సమస్యలూ తలెత్తుతాయి. కాబట్టి, దీన్ని సరైన సమయంలో గుర్తించి అదుపులో పెట్టుకోవాలి. ఈ దిశగా కాకరకాయ జ్యూస్ మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఆహార విధానంలో ఏవైనా మార్పులు చేసుకోవడానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరి.

కాకరకాయ జ్యూస్ ప్రయోజనాలు ఏంటో చూద్దాం

యూరిక్ ఆమ్లం తగ్గింపులో కాకరలో ఔషధ గుణాలు అపారం. ఓ గ్లాసెడు కాకరకాయ రసం క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ ఆమ్లం స్థాయులు సహజంగానే తగ్గిపోతాయి. కాకరలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరాటిన్ లాంటివి సమృద్ధిగా ఉంటాయి. ఇవి గౌట్ నివారణలో దోహదపడతాయి.

మధుమేహానికి మందుగా: మధుమేహం నియంత్రణలో కూడా కాకరకాయ ఎంతో ప్రయోజనకారి. విటమిన్ ఎ, సి, బీటా కెరాటిన్, ఇతర మినరల్స్, ఫైబర్ వల్ల ఇది ఇన్సులిన్‌లా పనిచేస్తుంది. రక్తంలో పెరిగే చక్కెర స్థాయుల నిర్వహణలో గొప్పగా ఉపయోగపడుతుంది.

ఎలా తీసుకోవాలి?:

ప్రతిరోజూ పొద్దునే పరగడుపున ఓ సగం కప్పు కాకరకాయ జ్యూస్ తీసుకోవాలి. దీనికి సైంధవ లవణం, లేదంటే నిమ్మరసం కలుపుకొంటే చేదు తగ్గుతుంది. గౌట్, ఆర్థరైటిస్ సమస్యల విషయంలో కాకరకాయ జ్యూస్ మేలుచేస్తుంది. జ్యూస్ ఒక్కటి మాత్రమే కాకుండా, కాకరకాయతో రకరకాల కూరలు చేసుకుని తినడమూ మంచిదే. కాకరకాయ పొడి కూడా తీసుకోవచ్చు. దీనికోసం కాకరకాయను బాగా కడగాలి. ఆ తర్వాత దాన్ని ముక్కలుగా చేసి, నీడలో ఆరబెట్టాలి. ఆ తర్వాత వాటిని నూరి పొడిగా చేసుకోవాలి. ఈ పొడిని రోజూ పొద్దునే సగం టీస్పూన్ గానీ, టీస్పూన్ గానీ నీళ్లతో కలుపుకొని సేవించాలి.

# ఒరుగులు.. పొడులు.. కోటి దాటి పరుగులు..







చిన్నప్పటి నుంచి ఆమె చదువుల్లో నేర్పరి. నిరంతరం పుస్తకాలతో దోస్తీ చేస్తూనే%ూ% తన తండ్రి పడే కష్టాన్నీ గమనించింది. పండిన టమాటాలను ధర లేక పొలంలోనే వదిలేసిన తల్లిదండ్రుల దైన్యాన్నీ చూసింది. ఆ కష్టాలను మనసులోనే దాచుకొని.. ఉన్నతంగా చదువుకుంది. కార్పొరేట్ కొలువు సాధించింది. కానీ, ఆమెకు కావాల్సింది ఇది కాదు. అందుకే, ఉద్యోగాన్ని వదిలేసి స్టార్టప్ ప్రారంభించింది సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన ఓడపల్లి కీర్తిప్రియ. 2018లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పి.. కాయగూరలతో ఒరుగులు, పొడులు తయారు చేయడం మొదలుపెట్టింది. స్థానిక రైతులకు గిట్టుబాటు ధర ఇస్తూ, వినియోగదారులకు సేంద్రియ ఉత్పత్తులను అందిస్తున్న 'కోహ్ ఫుడ్స్' వ్యవస్థాపకురాలు కీర్తిప్రియ సక్సెస్ స్టోరీ ఇది..

కీర్తి ప్రియది సాధారణ మధ్యతరగతి కుటుంబం. ఆమె తండ్రి వెంకన్న కానిస్టేబుల్‌గా పనిచేసేవారు. సొంతూరులో ఆరెకరాల సాగుభూమిలో వ్యవసాయం చేసేవారు. వరితోపాటు కూరగాయలు వేసేవారు. కీర్తి తల్లి విజయలక్ష్మి వ్యవసాయం చూసుకునేది. కీర్తి కోదాడ, వరంగల్‌లో ఇంటర్ వరకు చదివింది. తర్వాత బిట్స్ పిలానీలో బీఫార్మసీ,ఐఐఎం కోల్‌కతాలో ఎంబీఏ పూర్తి చేసింది. మంచి ప్యాకేజీతో కార్పొరేట్ ఉద్యోగం సాధించింది.


మంచి ఉద్యోగం లభించినా.. తాను కోరుకున్న జీవితం ఇది కాదు అనిపించింది ఆమెకు. చిన్నప్పుడు సాగులో తన తండ్రికి ఎదురైన చేదు అనుభవాలు ఆమెను కుదురుగా ఉండనివ్వలేదు. టమాటాలకు ధర లేక కోత కోయకుండానే వదిలేసిన తండ్రి దుఃఖం ఆమెను వెంటాడింది. తాను చదువుకునే రోజుల్లో తల్లి పంపించిన ఒరుగులు, పొడులను గుర్తు చేసుకుంటూ వాటినే ఎందుకు తయారు చేయకూడదని ఆలోచన చేసింది. దాన్ని అమలు చేయడానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించింది కీర్తి.

కల సాకారం..: ఎంబీఏ చదివిన కీర్తికి వ్యాపార మెలకువలు కొట్టిన పిండి. ఆ ధైర్యంతోనే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి 2018లో ఈ వ్యాపారం మొదలుపెట్టింది. తొలుత లక్ష రూపాయల వ్యయంతో సోలార్ డ్రయర్ కొనుగోలు చేసింది. తొలినాళ్లలో ఒడుదొడుకులు ఎదురైనా కుటుంబం సహకారంతో నిలబడింది. అంచెలంచెలుగా ఎదిగి 2021లో నట్స్ అండ్ ఫీల్డ్స్ ఇండస్ట్రీ ఏర్పాటు చేసింది. 2022లో 'కోహ్ ఫుడ్స్' సంస్థను స్థాపించి సేంద్రియ పద్ధతుల్లో పండించిన రకరకాల పంటలతో ఒరుగులు, పొడులు, టీ పొడి తయారు చేస్తూ.. తన కలను సాకారం చేసుకున్నది.

మహిళలకు ఉపాధి: తొండ గ్రామానికి పదిహేను కిలోమీటర్ల పరిధిలోని రైతులను కలిసి ఎలాంటి ఎరువులు, మందులు వేయకుండా కూరగాయలు, ఆకు కూరలు సాగు చేసేలా ప్రోత్సహించింది కీర్తి. అలా రైతులు సాగు చేసిన పంటను బహిరంగ మార్కెట్ కన్నా ఎక్కువ ధర ఇచ్చి కొనుగోలు చేస్తుంది.

టమాటాలు, బీట్‌రూట్, క్యారెట్, బెండకాయలు, మునగ, పాలకూర ఇలా 15 రకాలను సేకరించి, వాటిని ఒరుగులుగా, పొడులుగా తయారు చేసి 'కోహ్ ఫుడ్స్' బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్నది. అరటి పూతతో టీ పొడి తయారు చేస్తున్నది. కీర్తిప్రియ తన స్టార్టప్‌తో రైతులకు మేలు చేయడంతోపాటు 25 మంది మహిళలకు ప్రత్యక్షంగా ఉపాధి కల్పించింది.

ఎప్పట్నుంచో ఉన్నదే..: '2022లో 'కోహ్ ఫుడ్స్' ప్రొడక్షన్ ప్రారంభించాను. 20 లక్షల టర్నోవర్‌తో మొదలైన మా ప్రయాణం ఇప్పుడు కోటి రూపాయలకు చేరింది. ఈ ఏడాది రెండు కోట్లు టార్గెట్ పెట్టుకున్నాను. ఇది నా సొంత ఆలోచన కాదు. ఇప్పుడు మనం మర్చిపోయాం కానీ, సీజనల్ కాయగూరలతో ఒరుగులు పెట్టడం ఒకప్పుడు ఇంటింటా కనిపించేది. మా అమ్మ నాకు పంపిన ఒరుగులు, పొడులే నా ఆలోచనకు కారణమైంది. కోహ్ ఫుడ్స్ ద్వారా రైతులకు మద్దతుగా నిలవడం, మహిళలకు ఉపాధి కల్పించడం, వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందివ్వడం సంతృప్తినిస్తున్నది' అని చెబుతున్నది కీర్తి. ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలనుకునే యువతకు కీర్తిప్రియ ఆదర్శమని చెప్పవచ్చు.



## ఇన్‌కమింగ్ కాల్స్‌లో పేరు డిస్‌ప్లే

### త్వరలో ప్రవేశపెట్టనున్న ట్రాయ్

న్యూఢిల్లీ: మన మొబైల్‌కు ఎవరు ఫోన్ చేస్తున్నారో తెలుసుకోవాలంటే ట్రూ కాలర్ లాంటి థర్డ్ పార్టీ యాప్‌లపై ఆధారపడుతున్నాం. ఇకపై అలాంటి అవసరం లేకుండా, ఫోన్ కనెక్షన్ సమయంలో ఇచ్చిన ఐడీలోని పేరు ఇన్‌కమింగ్ కాల్స్ సమయంలో మొబైల్ స్క్రీన్‌పై కనిపించే సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు టెలికమ్యూ నికేషన్స్ శాఖ అందించిన ప్రతిపాదనలను టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఆమోదం తెలిపింది. వచ్చే ఏడాది మార్చి నాటికి ఇది అందుబాటులోకి రానుంది. కాలింగ్ నేమ్ ప్రెజెం టేషన్ (సీఎన్‌ఏపీ)గా పేర్కొనే ఈ సర్వీస్ ద్వారా ఇకపై వినియోగ దారులు తమకు వచ్చే కాల్స్‌లో పారదర్శకత పొందుతారు. మనకు కాల్ చేసే వ్యక్తి ఆయా టెలికం ఆపరేటర్ వద్ద ఏ పేరుతో అయితే సిమ్ తీసుకున్నాడో ఆ పేరు మాత్రమే మనకు డిస్‌ప్లే అవుతుంది. దీని ద్వారా స్పామ్ కాల్స్ బెడద తప్పుతుంది. సీబీఐ, ఐటీ, పోలీస్, సీఐడీ వంటి పేర్లతో మోసపుచ్చే అవకాశం ఉండదు. వినియోగ దారులకు ఈ ఫీచర్ డిఫాల్ట్‌గా ప్రారంభమవుతుంది.

# ఏపీలో కొత్త పొత్తులు

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీలో కమ్యూనిస్టులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో జత కడతారా? అందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రెండువైపుల నుంచి చర్చలు మొదలయ్యాయా? రెండు వైపులా ఇది ఆవశ్యమా? పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఉంది. ఎన్డీఏలో తెలుగుదేశంతో పాటు జనసేన భాగస్వామ్య పక్షాలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో బిజెపి ఉంది. వైసిపి ఒంటరి పోరాటం చేస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమి లో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో తటస్థ వైఖరి అనుసరిస్తోంది. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించి బిజెపి విషయంలో సానుకూలంగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో ఒంటరి పోరాటం కంటే వామపక్షాలతో పొత్తు పెట్టుకోవడమే మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా సిపిఎం జగన్ విషయంలో సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. సిపిఎం ప్రధాన కార్యదర్శిగా ఉన్న మధు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత. ఆయన అసలు పేరు మధుసూదన్ రెడ్డి గా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి బంధువు అ వుతారని కూడా ప్రచారంలో ఉంది. జగన్మోహన్ రెడ్డి సీఎం గా ఉన్న సమయంలో మధు అనారోగ్యానికి గురైతే పరామర్శించారు. అటు తరువాత సిపిఎం అనుబంధ పత్రికకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున భారీగా ప్రకటనలు కూడా వచ్చాయి. దీంతో గత పదేళ్లుగా జగన్ విషయంలో సిపిఎం పెద్దగా సౌండ్ చేయలేదు. కానీ సిపిఐ మాత్రం గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా గట్టిగానే స్టేట్మెంట్లు ఇచ్చిందిమారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జగన్ పొత్తుల విషయంలో పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఒంటరి పోరాటం చేయడం సాహసమే. అందుకే వామప క్షాలతో పొత్తు పెట్టుకోవడం మేలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లు తెలుస్తోంది. తాజాగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన ఈశ్వరయ్య ఎంపికయ్యారు. దీని వెనుక పొత్తు స్నేహం ఉన్నట్టు ప్రచారం సాగు తోంది. అయితే బిజెపికి జగన్ సానుకూలంగా ఉంటారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తున్నారు. అలాగే చంద్రబాబు పట్ల వామపక్షాలకు ఆ స్థాయిలో వ్యతిరేకతలేదు. కానీ ఇప్పుడు ఏపీలో రాజకీయ ఉనికి చాటుకోక తప్పదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కంటే ఏపీలో వైసీపీ బలంగా ఉంది. అందుకే ఆ పార్టీతో స్నేహం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి వామపక్షాలు. ఇప్పటివరకు ఒంటరి పోరాటం అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నినాదం. దమ్ముంటే ఒంటరిగా పోటీకి రండి అంటూ టిడిపి తో పాటు జనసేనకు సవాల్ విసురుతూ వస్తోంది వైసిపి. 2014, 2019 ఎన్నికల్లో ఇదే వామపక్షాలు ఉన్న జగన్ పట్టించుకోలేదు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత వామపక్షాల ఉద్యమాన్ని అణచివేశారు జగన్. అడుగడుగునా వారిని అవమానించారు. అటువంటి వామపక్షాలు ఇప్పుడు జగన్తో జతకలుస్తాయి అన్నది అనుమానమే. అయితే ఇప్పుడు పొత్తు ఇరువర్గాలకు అనివార్యం. ఆపై కూటమి ప్రభుత్వం బలంగా ఉంది. అందుకే ఇప్పుడు ఆ రెండు పక్షాలు కలుస్తాయని ప్రచారం నడుస్తోంది.

# దేశీయ తొలి ప్రైవేట్ రాకెట్..

## హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అరుదైన ఘనత

### వాణిజ్య ప్రయోగానికి స్కైరూట్ సిద్ధం

### భారత్‌లో ఇస్రో కాకుండా ఇతర సంస్థలకిదే మొదటిసారి




**హైదరాబాద్,తెలంగాణ దిశ :** దేశంలో అంతరిక్ష ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్ ఇస్రో. అయితే భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కున్న ఈ ఘనత ఇక ఎంతోకాలం కొనసాగకపోవచ్చు. అవును మరి. ఇస్రోను తక్కువ చేయడం కాదుగానీ.. హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ ఓ వాణిజ్య రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నది. భారత్‌లో ఈ తరహా తొలి ప్రైవేట్ రాకెట్ ఇదే కావడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్.. స్కైరూట్ ఏరోస్పేస్ ఓఅరుదైన ఘనతను సాధించబోతున్నది. దేశంలోనే మొదటిసారి సొంతంగా ఓ వాణిజ్య రాకెట్‌ను తయారుచేసి ప్రయోగించబోతున్నది. వచ్చే 3 నెలల్లో ఈ భారత తొలి ప్రైవేట్, కమర్షియల్ రాకెట్ గగనతలంలోకి దూసుకుపోవచ్చని చెప్తున్నారు. ప్రస్తుతం దేశీయంగా భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాత్రమే ఈ తరహా ప్రయోగాలను చేస్తున్నది. అయితే ఇక స్కైరూట్ ఏరోస్పేస్ సైతం అందుకు వేదిక కాబోతుండటం గమనార్హం.

జనవరిలో..: ఇద్దరు మాజీ ఇస్రో శాస్త్రవేత్తల కంపెనీయే ఈ స్కైరూట్ ఏరోస్పేస్. వచ్చే ఏడాది జనవరిలో అంతరిక్షంలోకి తమ తొలి పూర్తిస్థాయి శాటిలైట్ మిషన్‌ను పంపాలని స్కైరూట్ ప్రయత్నిస్తున్నది. దీంతో భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యానికి పునాదులు పడ్డట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, టీమ్‌సెక్, జీఐసీ వంటి ఇన్వెస్టర్లు ఈ ప్రాజెక్టు వెనుక ఉన్నారు. అయితే వచ్చే ఏడాది ప్రతీ 3 నెలలకోసారి ఒక ప్రయోగాన్ని చేపట్టాలని స్కైరూట్ యోచిస్తున్నది. ఈ క్రమంలోనే 2027కల్లా నెలకోసారి జరుపాలనుకుంటున్నామని చెప్తున్నది.

9 నెలలు.. 3 మిలియన్ డాలర్లు: ఒక్కో రాకెట్ నిర్మాణానికి దాదాపు 8-9 నెలల సమయం పడుతుందని, 2-3 మిలియన్ డాలర్ల ఖర్చు అవుతుందని స్కైరూట్ సీఈవో పవన్ చందన చెప్తున్నారు. దేశ, విదేశీ కస్టమర్ల పేలోడ్స్‌తో ఒక్కో ప్రయోగం ద్వారా సుమారు 5 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని అందుకోవచ్చనీ అంటున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా చిన్నపాటి శాటిలైట్ల ప్రయోగాలకు డిమాండ్ పెరుగుతున్నదంటున్న స్కైరూట్.. తమ ప్రయోగాలతో ము న్ముందు భారత, అంతర్జాతీయ క్లయింట్లకు మరింత చౌకగా ఈ సేవలు అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావాన్ని వెలిబుచ్చుతున్నది. 2018లో స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థను స్థాపించారు. ఫండింగ్‌లో భాగంగా రూ.850 కోట్ల నిధులను ఈ కంపెనీ సమీకరించింది. 2022 నవంబర్‌లో తమ సబ్‌ఆర్బిటల్ వెహికిల్ విక్రమ్-ఎస్‌ను పరీక్షించడం ద్వారా ఓ రాకెట్‌ను లాంచ్ చేసిన తొలి ప్రైవేట్ భారతీయ సంస్థగా స్కైరూట్ గుర్తింపు పొందింది. ప్రస్తుతం ఇంజినీరింగ్, సరఫరాపరమైన సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ సంస్థ.. 2028 మార్చి నాటికి లాభాల్లోకి అడుగుపెడుతామన్న ధీమాను కనబరుస్తున్నది. భారతీయ ప్రైవేట్ స్పేస్ ఇండస్ట్రీలో 200కుపైగా స్టార్టప్‌లు. 2033కల్లా ఈ రంగం విలువ 44 బిలియన్ డాలర్లకు చేరగలదని డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ అంచనా వేస్తున్నది.

# ఎంజీఎంలో ఏం జరుగుతోంది..?

**వరంగల్:,తెలంగాణ దిశ :** వైద్యులను ప్రాణదాతలు అని పిలుస్తుంటారు. కనిపించే దేవుళ్ళగా రోగులు కొలుస్తుంటారు. అటువంటి గొప్ప పేరు ఉన్న వైద్యులు రోగులకు చికిత్స అందించి.. ఇంకా మంచి పేరు తెచ్చుకోవాల్సి ఉండగా.. చికిత్సను పక్కనపెట్టి దోపిడికి పాల్పడుతున్నారు. అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడి ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల విభాగంలో అతిపెద్దదైన ఎంజీఎం లో అవినీతి వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇటీవల ఈ ఆసుపత్రిలో ఒకటే ఆక్సిజన్ సిలిండర్ ను ఇద్దరు చిన్నారులకు పెట్టడం చర్చకు దారి తీసింది. దీనిపై మీడియాలో ప్రముతంగా వార్తలు రావడంతో వైద్య శాఖ మంత్రి ఎంజీఎం పై చర్యలు తీసుకున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే అందులో నిజం లేదని తర్వాత తేలింది.. ఇటీవల ఎంజీఎం లో రోగులపై సెక్యూరిటీ గార్డ్ లు దాడి చేశారు. ఆ దాడికి సంబంధించిన దృశ్యాలు కూడా మీడియాలో విపరీత ంగా కనిపించాయి. ఈ ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించడం.. మీడియాలో ప్రముఖంగా రావడంతో ఎంజీఎం సూపరిండెండెంట్ పై చర్యలు తీసుకున్నది. ఈ సంఘటన తర్వాత ఎంజిఎం లో ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఎంజీఎం లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల రెండు కోట్ల నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ నిధులు స్వాహా కావడంతోపాటు టెండర్లు వేయకుండానే స్టేషనరీ కొనుగోలు చేసినట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఆస్పత్రి వర్గాలలో చర్చకు దారితీస్తోంది. ఎంజీఎం లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల్లో ఒకరు ఈ అవినీతి వ్యవహారాన్ని మీడి యాకు లిక్ చేసినట్టు తెలుస్తోంది. ఓవర్గం ఎంజీఎంలో ఇష్టాను సారంగా ప్రవర్తిస్తోందని.. పై అండలు చూసుకుని అడ్డగోలుగా దోపిడీ చేస్తోందని మరో వర్గం ఆరోపిస్తోంది. మరో వర్గానికి చెందిన ఉన్నతాధికారి మీడియాకు లింకులు ఇవ్వడంతో ఈ వ్యవహారం బయటికి వచ్చింది. ఈ కుంభకోణంపై విజిలెన్స్ విచారణ చేపడితే నిజాలు బయట పడతాయని తెలుస్తోంది. ఎంజీఎం కొత్త బాస్ దీనిపై దృష్టి పెడితే బాగుంటుందని రోగులు అంటున్నారు. ఇటీవల కాలంలో సెక్యూరిటీ గార్డులు కూడా రోగులపై దాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్యూరిటీ గార్డులు పై అండదండలు తీసుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని విమర్శలున్నాయి.. కొత్త బాస్ సెక్యూరిటీ గార్డుల వ్యవహార శైలి పట్ల దృష్టి సారించాలని.. వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సేవల విషయంలో పారదర్శకతను పెంపొందించాలని కోరుతున్నారు.



# పదవీ విరమణ పొందిన కార్మికుని ఈ ఘన సన్మానం

**కమాన్‌పూర్,తెలంగాణ దిశ :** పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికునికి ఘన సన్మానం నిర్వహించారు. మోతుకూరి వెంకటేశ్వర్లు ఇ పి ఎలెక్ట్రిషన్ ఆర్.జి త్రీ పరిధిలోని ఓసిపి-2,సింగరేణి కంపనీ లో సుదీర్ఘంగా 35 సంవత్సరాలు కార్మికునిగా పనిచేశారు. యాజమాన్యం ఆదేశాల మేరకు క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి సింగరేణి కంపని అభివృద్ధి లో భాగస్వాములు కావడం జరిగింది.కాలి సమయములో తోటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సేవా చేయడమే కాకుండ ఆధ్యాత్మికగా కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొని అధికారులు, కార్మికులు మరియు సహచర సమీప కుటుంబాల మన్ననలు పొంది పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతుకూరి వెంకటేశ్వర్లు భార్య పిల్లలతో కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యకులు అధ్యక్షుడు వేగోలపు మల్లయ్య జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య జనరల్ సెక్రటరీ పట్నం సత్యనారాయణ పాల్గొన్నారు.



# వర్క్ పర్మిట్ ఆటోమేటిక్ పొడిగింపు రద్దు చేసిన అమెరికా




వాషింగ్టన్ : హెచ్1బి వీసా ఫీజును భారీగా పెంచిన కొన్ని వారాల్లోనే.. అమెరికా విదేశీ వలసదారులపై మరో కఠినమైన నిర్ణయం తీసుకుంది. విదేశీయులకు అవసరమైన ఉపాధి అధికార పత్రాలు- వర్క్ పర్మిట్లు (ఇఎడి) ఆటోమేటిక్ పొడిగింపును రద్దు చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. ఇది పెద్ద సంఖ్యలో ఉన్న భారతీయ వలసదారులు మరియు కార్మికులపై తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. వలసలను అరికట్టే తాజా ప్రయత్నాలలో భాగంగా ..వారి ఉపాధి అధికారాలు లేదా వర్క్ పర్మిట్లు అనుమతుల చెల్లుబాటును పొడిగించే ముందు "ఏలియన్స్ (విదేశీయులు) సరిగా పరీక్షించడం మరియు తనిఖీ చేయడం" ప్రాధాన్యతగా తీసుకున్నట్లు యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీస్ (డిహెచ్ఎస్) బుధవారం ప్రకటన విడుదల చేసింది. తాజా నిబంధనల ప్రకారం.. 2025ఆ తర్వాత తమ ఇఎడిని పునరుద్ధరించడానికి దాఖలు చేసే విదేశీయులకు ఇకపై ఆటోమేటిక్ పొడిగింపు లభించదని డిహెచ్ఎస్ ఆప్రకటనలో తెలిపింది. ఒక ఏలియన్ ఉద్యోగ అధికారం లేదా డాక్యుమెంటేషన్ పొడిగించబడే ముందు తగిన పరిశీలన మరియు స్క్రీనింగ్ పూర్తయిందని నిర్ధారించుకోవడం సాధారణ చర్య. అయితే అమెరికాలో పనిచేయడం అనేది ఒక హక్కుకాదు, ఒక అవకాశం అని ఏలియన్స్ గుర్తుంచుకోవాలని యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసెఫ్ ఎడ్లో తెలిపారు. దీంతో అమెరికాలో పనిచేయడానికి ఉపాధి అనుమతి కోసం దరఖాస్తు చేసుకునే విదేశీయులను తరచుగా తనిఖీ చేయాల్సి వుంటుంది. ఈ నిర్ణయంతో హెచ్1బి, ఎల్, ఇ వీసాదారుల భాగస్వామ్యులు, శరణార్థి లేదా శరణార్థి హెూదా కలిగిన విదేశీయులపై తీవ్ర ప్రభావం పడనుంది. తాజా నిబంధనల ప్రకారం.. వర్క్‌పర్మిట్ల గడువు ముగియడానికి 180 రోజుల ముందే రెన్యువల్ కోసం దరఖాస్తులు సమర్పించాలని డిహెచ్ఎస్ విదేశీయు లకు సూచించింది.

ఆ తర్వాత నుంచి వర్క్ పర్మిట్లను పునరుద్ధరించేందుకు దరఖాస్తు చేసుకునే వలసదారులకు ఇకపై ఆటోమేటిక్ రెన్యువల్ ఉండదని తెలిపింది. అయితే ఈ తేదీ కంటే ముందు వర్క్ పర్మిట్లను పొందిగించుకున్న వారిపై ఎలాంటి ప్రభావం ఉండదని డిహెచ్ఎస్ ప్రకటించింది. బైడెన్ ప్రభుత్వ హయాంలోపాత నిబంధనల ప్రకారం వర్క్ పర్మిట్లను పునరుద్ధరించడానికి సకాలంలో ఫారమ్ 1-765ని దాఖలు చేసే విదేశీయులు 540 రోజుల ఆటోమేటిక్ పొడిగింపును పొందేవారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో అమెరికా అధ్యక్షుడు వాచ్1బి వీసాల ఫీజును పెంచుతూ ఒక ప్రకటనపై సంతకం చేసిన సంగతి తెలిసిందే. అమెరికా సెన్సస్ డేటా ప్రకారం.. 2022 నాటికి అమెరికాలో సుమారు 4.8మిలియన్ల (48 లక్షల మంది) భారతీయ అమెరికన్లు నివసిస్తున్నారు. ఇందులో 66శాతం మంది భారతీయ అమెరికన్లు వలసదారులు కాగా, 34 శాతం మంది అమెరికాలో జన్మించిన వారు.

# వందేభారత్ స్లీపర్ రెడీ...



చెన్నై: భారతదేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలు ప్రారంభానికి సిద్ధమవుతోంది. ప్రయాణికుల సౌకర్యార్థం భారత రైల్వే ఈ స్లీపర్ ట్రైన్‌ను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దింది. దూర ప్రయాణాలు చేసే ప్రయాణికులకు విలాసవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించేలా విమానాల స్ఫూర్తితో కూడిన ఇంటీరియర్‌లు, ఆధునిక సౌకర్యాలు, మెరుగైన భద్రతా వ్యవస్థలతో ప్రీమియం అనుభవాన్ని అందించేలా క్యాబిన్‌ను డిజైన్ చేసింది. అయితే వందేభారత్ స్లీపర్ కోచ్‌లోని ఫస్ట్‌క్లాస్ క్యాబిన్‌కు సంబంధించిన నమూనా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ నమూనా వీడియోలో ఫస్ట్-క్లాస్ స్లీపర్ క్యాబిన్‌లు, ఎర్గోనామిక్ సీటింగ్, ఆటోమేటిక్ డోర్లు, రీడింగ్ లైట్లు, వై-ఫై కనెక్టివిటీ, ఛార్జింగ్ పాయింట్లు, డిజిటల్ డిస్‌ప్లే ప్యానెల్‌లు, సెన్సార్ ఆధారిత లైటింగ్ ఉన్నాయి. ఇవి నెటిజన్లను ఎంతగానో అకర్షించాయి.

ఇది చూడ్డానికి చాలా ప్రీమియంగా కనిపిస్తున్నాయి. చాలా మంది నెటిజన్లు ఈ డిజైన్‌ను ప్రశంసిస్తూ, భారతదేశ ఇంజనీరింగ్ పురోగతిపై గర్వం వ్యక్తం చేశారు. మరికొందరు మాత్రం ప్రజా రవాణాలో అలాంటి లగ్జరీని క్యాబిన్‌లను ఏర్పాటు చేస్తే.. జనాలు వాటిని నాశనం చేస్తారని చెప్పుకొచ్చారు. మరికొ ందరు ఈ ప్రీమియం సేవలను పొందే అర్హతను నిర్ణయించడానికి క్రెడిట్ స్కోర్ మాదిరిగానే "పౌర స్కోర్" వ్యవస్థను ప్రవేశపెట్టాలని కామెంట్ చేశారు.

ఇదిలా ఉండగా భారతదేశపు మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ట్రైన్‌లో ప్రయాణించేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మరో వ్యక్తి కామెంట్ చేశారు. ఇక దేశంలో మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ ఢిల్లీ-పాట్నా మార్గంలో నడవనున్నట్టు తెలుస్తోంది. ఈ ట్రైన్ గంటకు 160 కి.మీ వేగంతో నడుస్తుంది. ఈ మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ ట్రైన్ 16-కోచ్‌ల కాన్ఫిగరేషన్‌ను కలిగి ఉంటుంది, ఇందులోపదకొండు ౦ఎ 3-టైర్ కోచ్‌లు, నాలుగు ౦ఎ 2-టైర్ కోచ్‌లు,ఒక ౦ఎ ఫస్ట్ క్లాస్ కోచ్ ఉంటాయి, 823 స్లీపర్ బెర్త్‌లతో దాదాపు 1,128 మంది ప్రయాణికులకు వసతి కల్పిస్తుంది.

# ఏపీలో ఆల్ ఇన్ వన్ యాప్

**ఒంగోలు,తెలంగాణ దిశ :** విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా బిల్లు చెల్లింపులు, కొత్త కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవడం సులభం కానుంది. అంతేకాకుండా.. ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ ఉపకరణాలు ఎంత కరెంటు ఉపయోగి స్తున్నాయో ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఏమైనా సందేహాలు ఉంటే అధికారులతో నేరుగా సంప్రదించే అవకాశం ఈ యాప్ ద్వారా కల్పించారు. కాగా ఇటీవల, విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ అధికారులను హెచ్చరించారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తోంది. వినియోగదారుల సమస్యలను మరింత వేగంగా, సమర్థంగా పరిష్కరించడానికి ఏపీఎస్పీడీసీఎల్ యాప్‌లో ప్రత్యేక ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌ను ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో.. ప్లేస్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీనిద్వారా వచ్చిన సమస్యలను విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలిస్తారు. అనంతరం వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తారు యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించొచ్చు. బిల్‌పే అనే ఆప్షన్ ద్వారా సర్వీసు నంబరు, మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే.. వినియోగదారులు వాడిన యూనిట్లు.. చెల్లించాల్సిన నగదు.. బిల్ లెడ్జర్ వివరాలు ప్రత్యక్షమవు తాయి. అనంతరం పేమెంట్ చేయాల్సి ఉంటుంది. ఇక కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం అప్లికేషన్ కూడా చేసుకోవచ్చు. అందుకోసం అన్ని వివరాలను యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తును అధికారులు పరిశీలించి కొత్త కనెక్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటారు. కాగా, ఇంట్లో ఏయే ఎలక్ట్రానిక్ పరికరాలు ఎంత విద్యుత్తు వినియోగిస్తున్నాయో.. ఈ యాప్‌లో ఉన్న ఎనర్జీ కాలిక్యులేటర్ ద్వారా తెలుసుకోవచ్చు. నెలవారీ విద్యుత్తు మీటరు రీడింగ్ వివరాలు ఎంటర్ చేస్తే.. ఆ సమాచారం కనిపిస్తుంది. అంతేకాకుండా, కరెంట్ ఆదా చేయడానికి కూడా ఈ యాప్‌లో సలహాలు, సూచనలు ఉంటాయి.

విద్యుత్ అధికారుతో కూడా నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపే వెసులుబాటు ఈ యాప్‌లో ఉంది. సూపర్ యాప్ ద్వారా కస్టమర్ సేవలు కూడా అందిస్తోంది ఏపీఎస్పీడీసీఎల్. వినియోగదారులు తమ సమస్యలనుఈ యాప్‌లో పొందుపరచొచ్చు. విద్యుత్తు శాఖ అందిస్తున్న సేవలపై ఫీడ్‌బ్యాక్ కూడా ఇవ్వొచ్చు. సంతృప్తి లేదా అసంతృప్తి తెలియజే యొచ్చు. వినియోగదారుల పరిధిలోని అధికారుల ఫోన్ నంబర్లు ఈయాప్‌లో ఉంటాయి. వారికి ఫోన్ చేసి సందేహాలు అడిగి తెలుసుకోవచ్చు. అంతేకాకుండా వినియోగదారులకు సంబంధించిన టారిఫ్ వివరాలు కూడా యాప్‌లో ఉంటాయి. విద్యుత్ వినియోగదా రులకు మెరుగైన, సత్వర సేవలను అందించాలని ఇటీవల ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అక్టోబర్ 22న ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో 9 సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజినీర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నిర్వహించారు. వినియోగదారుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సంస్థ పరిధిలోని 410 సెక్షన్లలో వినియోగదారులకు అందుబాటులో ఉంటూ నిరంతర విద్యుత్ సరఫరాలో ఓల్టేజ్ సమస్య లేకుండా చేయడానికి అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని శివ శంకర్ వార్నింగ్ ఇచ్చారు.

# పొగాకు వద్దంటే వినరే..



**గుంటూరు, :,తెలంగాణ దిశ :** ప్రభుత్వం వద్దన్నా రైతులు బర్లీ పొగాకు సాగును ఆపడం లేదు. ఖరీఫ్ లో 21 వేల ఎకరాల్లో సాగు చేయగా, అందులో 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. కొనుగోలుదారుల స్పష్టత లేక, ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టినా, సమస్య తీరడం లేదు. రబీలోనూ సాగు పెరిగే అవకాశం ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం వద్దని చెప్పినా రైతులు వినడం లేదు.. నిషేధించినా సరే వెనక్కు తగ్గడం లేదు. రాష్ట్రంలో రైతులు బర్లీ పొగాకు సాగు ఆగడం లేదు. ఈసారి ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే 21 వేల ఎకరాల్లో రైతులు ఈ బర్లీ పొగాకు వేశారు. అత్యధికంగా ప్రకాశం జిల్లాలో 11,400 ఎకరాల్లో, పల్నాడు జిల్లాలో 4,600 ఎకరాల్లో, కర్నూలు జిల్లాలో 4,000 ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో, 15 వేల ఎకరాలు బర్లీ పొగాకే. ఎఫ్‌సీవీ (ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు) రకం కేవలం 6 వేల ఎకరాల్లోనే సాగైంది.. ఏడు జిల్లాల్లో కొద్ది విస్తీర్ణంలో సాగు చేశారు. మొత్తం 21 వేల ఎకరాల్లో.. 6 వేల ఎకరాలు ఫుల్ క్యూర్డ్ వర్జీనియా పొగాకు (ఎఫ్‌సీవీ) రకం కాగా.. మిగిలిన 15 వేల ఎకరాలు బర్లీ పొగాకు. ఈ పొగాకును ఎవరు కొనుగోలు చేస్తారు.. ఎంత ధరకు కొనుగోలు చేస్తారో కూడా క్లారిటీ లేదు. చాలామంది రైతులు మరే పంట వేయాలో తెలియక చాలామంది పొగాకు సాగు వైపే మొగ్గు చూపుతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే.. రబీ సీజన్‌లో కూడా బర్లీ పొగాకు సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. అప్పుడు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. గతేడాది క్వింటాలుకు రూ.15 వేలు పలికిన బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు ధరలు ఈ ఏడాది గణనీయంగా పడిపోయాయి. వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారిని ఆదుకోవడానికి ముందుకు వచ్చింది. మార్క్‌ఫెడ్ ద్వారా 19.73 మిలియన్ కిలోల బ్లాక్ బర్లీని కొనుగోలు చేసింది. క్వింటాలుకు రూ.12 వేలు ధర నిర్ణయించినా, చాలా మంది రైతులకు ఆ ధర కూడా దక్కలేదు. కొనుగోలు ప్రక్రియలో ధరలో కోత పడిందని రైతులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారుల ద్వారా మరో 50 మిలియన్ (5 కోట్ల) కిలోల పొగాకును కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయినప్పటికీ, ఇంకా చాలా మంది రైతుల ఇళ్లలో పొగాకు అమ్ముడుపోకుండానే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైట్ బర్లీ సాగు చేసిన రైతులు కూడా ఈ ఏడాది నష్టాలనే ఎదుర్కొన్నారు. గత ఏడాది క్వింటాలుకు రూ.15 వేలు లభించిన ధర, ఈ ఏడాది రూ.12 వేల నుంచి అతికష్టం మీద మాత్రమే రూ.15 వేలకు చేరింది. అంటే ధరలో పెద్దగా పెరుగుదల లేదని, కొందరు రైతులు రూ.12 వేలకే అమ్ముకోవాల్సి వచ్చిందని చెబుతు న్నారు. కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో వైట్ బర్లీ పొగాకు సాగు ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలలోని రైతులు ఈ ధరల పతనంతో తీవ్రంగా నష్టపోయారు.


వ్యాపారులు ముందుకు రాకపోవ డం, ప్రభుత్వ కొనుగోళ్లు కూడా ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఏపీ ప్రభుత్వం హెచ్‌డీ బీఆర్‌జీ, హెచ్‌డీ బర్లీ, బ్లాక్ బర్లీ వంటి పొగాకు రకాల సాగును నియంత్రించింది. ఈ నియంత్రణలో భాగంగా, జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసీల్దార్ల నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు.

# గరం...గరంగా పాలకుర్తి పాలిటిక్స్

**వరంగల్,తెలంగాణ దిశ :** ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీరెడ్డికి పట్టం కట్టిన పాల కుర్తి. పాలకుర్తి నియోజకవర్గంలో పాలిటిక్స్ గరం గరంగా నడు స్తున్నాయి. అధికార? ప్రతిపక్ష పార్టీల మధ్య జరగాల్సిన పోటాపోటీ రాజకీయాలు స్వంత పార్టీలోనే జరుగుతున్నాయి. అధికార హస్తం పార్టీ నేతలు రెండుగా చీలిపోయి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుం టున్నారట. దీంతో నియోజకవర్గ అభివృద్ధి మాట పట్టించుకునేవారు లేరని స్థానికులు అసంతృప్తికి లోనవుతున్నారట. ఎర్రబెల్లిని ఓడించి యశస్వినీరెడ్డికి పట్టం కట్టిన పాలకుర్తి ప్రజలు సంక్షేమం, అభివృద్ధి లో నియోజకవర్గం దూసుకుపోతుందని భావించారట. ఝాన్సీ రెడ్డి, యశస్వినీ రెడ్డిలు రాజకీయాలకు కొత్త కావడంతో?. పార్టీలను పక్కనబెట్టి డెవలప్మెంట్ పైనే దృష్టి పెడతారని ఆశపడ్డారట. అయితే ఇప్పుడు తమ పరిస్తితి పెనం నుండి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన చెందుతున్నారట. సొంత నిధులు ఖర్చు పెట్టైనా అభివృద్ధి చేస్తామని హామీలు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఆమెఅత్త ఝాన్సీ రెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ గా నిలుపుతామని ప్రజలకు ప్రామిస్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను సొంత నిధులు ఖర్చు పెట్టైనా పూర్తి చేస్తామని హామీల వర్షంగుప్పించారు. కానీ నెలల గడుస్తున్న కొద్దీమాటలు తప్ప, అభివృద్ధి బాటలు కనిపించట్లేదట. నియోజకవర్గంలో అభివృద్ధి జరగట్లేదని స్వంత పార్టీ నేతలే తమ ఎమ్మెల్యేపై మండిపడుతున్నారట. కొం తమంది నేతలు ధైర్యం చేసి ప్రజలకిచ్చిన హామీల మాటేమిటని అడిగితేపార్టీ నుండి వెలివేసి..మాతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ సినిమా డైలాగులు చెప్తున్నారట. గోదాంల నిర్మాణాలపై కాంగ్రెస్ నాయకుడు ఫైర్. ప్రస్తుతం దేవరుప్పుల మండలంలో 5కోట్ల రూపాయల నిధులతో గోదాంల నిర్మాణానికి ప్రభుత్వంసంకల్పించింది. అయితే ప్రభుత్వ స్థలంలో అందరికీ అందుబాటులో ఉండే చోట నిర్మాణాలు చేయాలని సొంత పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దేవరుప్పుల శివారులోని మనుపాడ్ గుట్టలను తొలగించి గోదాంల నిర్మాణం చేయాలని కొందరు నేతలుసూచిస్తున్నారు. అయితే పర్యావరణానికి హానిరిగేలా? గుట్టలను తొలగిస్తే ఊరుకోబోమని కాంగ్రెస్ నాయకుడు పెద్ది కృష్ణమూర్తి ఫైర్అయ్యారు. దీంతో ఆగ్రహానికి లోనైన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మరో సినిమా డైలాగ్ అందుకున్నారట. గ్రామస్తుల నిర్ణయం చెప్తే?ఈ డైలాగులు ఏంటని కాంగ్రెస్ శ్రేణులే విస్తుపో యారట. ప్రజల సంక్షేమం కోసం మాట్లాడితే వార్నింగ్ ఇస్తున్న అత్త ఝాన్సీ. గత కొద్ది నెలలుగా నియోజకవర్గ వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను పంపిణీ చేయాలని నిరసనలు జరుగుతున్నాయి. ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్రూంలు పంపిణీ చేయాలని కొంతమంది హస్తం పార్టీ నేతలే పట్టుబడుతున్నారట. ఇలాప్రజల సంక్షేమం కోసం ఆలోచించి మాట్లాడితే?. తమతో పెట్టుకుంటే నిప్పుతో పెట్టుకున్నట్లే అంటూ తమ చుట్టూ ఉన్న నేతలకే వార్నింగ్స్ ఇస్తున్నారట ఎమ్మెల్యే అత్త ఝాన్సీ రెడ్డి.

అభివృద్ధిని పట్టించుకోవడం లేదని స్థానికుల అసం తృప్తి. నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్ల పరిస్తితి అధ్వాన్నంగా మారి,ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఇక ఖమ్మం హైవే ప్రతిరోజూ ప్రమాదాలతో రక్తసిక్తంగా మారుతోంది. సమస్యలు చెప్పు కుంటే మళ్ళీ సినిమా డైలాగులు చెప్తారేమోనని సైలెంట్ గా బాధలు అనుభవిస్తున్నారట నియోజకవర్గ ప్రజలు. రాజకీయాలకు అతీతం తమ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎర్రబెల్లిని ఓడిస్తే? అభివృద్ధి సంక్షేమం దేవుడెరుగు సమస్యలు చెప్పుకుంటే రీసౌండ్ లో డైలాగులువినాల్సి వస్తుందని లోలోపలేమదన పడుతున్నారట పాలకుర్తి ప్రజలు. అభివృద్ధిలో దూసుకెళ్తామనుకున్న ఆశలన్నీ అడియాసలైనట్లేనని తలలు పట్టుకుంటున్నారట నాయకులు.

# చెవి నొప్పి తగ్గేందుకు సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..



చెవి ఇన్‌ఫెక్షన్ లేదా చెవిలో నొప్పి, ఇతర చెవి సమస్యలు సాధారణంగా చాలా మందికి తరచూ వస్తూనే ఉంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్నవారిలో, ఆహారపు అలర్జీలు ఉన్నా, పోషకాల లోపం,చెవి లోపల అంతర్గత గాయాలు అయినప్పుడు, వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నప్పుడు సహజంగానే కొందరికి చెవి సమస్యలు వస్తాయి. కొందరికి చెవుల్లో నుంచి ద్రవం బయటకు వచ్చి నొప్పిఇంకా ఎక్కువగా ఉంటుంది. దీంతో తీవ్రమైన ఇబ్బందిగా అనిపిస్తుంది. కొందరికి కేవలం ఒక చెవిలోనే ఈ సమస్యలు వస్తాయి, మరికొందరికి రెండు చెవుల్లోనూ ఇలా అవుతుంది. చిన్నారుల్లో చెవి సమస్యలు తరచూ వస్తుంటాయి. అయితే ఈ సమస్య ఎవరికి వచ్చినా సరే అందుకు కొన్ని ఇంటి చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. వీటిని పాటించడం


## వీటిని పాటించండి చాలు..!

వల్ల అన్ని రకాల చెవి సమస్యల నుంచి బయట పడవచ్చు. చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

ఉప్పు,వెల్లుల్లి..: చెవి ఇన్‌ఫెక్షన్, చెవి నొప్పిని తగ్గించేందుకు ఉప్పు బాగా పనిచేస్తుంది. కొద్దిగా ఉప్పును తీసుకుని పెనంపై వేడి చేసి దాన్ని వస్త్రంలో చుట్టి దాంతో నొప్పి ఉన్న చెవిపై 5 నుంచి 10 నిమిషాల పాటు కాపడం పెట్టాలి. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే చెవిలో ఉండే ద్రవం బయటకు వస్తుంది. నొప్పి, వాపు తగ్గిపోతాయి. ఇన్‌ఫెక్షన్ నుంచి బయట పడవచ్చు. ఇలా తగ్గే వరకు చేయవచ్చు. అలాగే చెవి సమస్యలను తగ్గించేందుకు వెల్లుల్లి కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. రెండు వెల్లుల్లి రెబ్బలు, రెండు లవంగాలను తీసుకొని ఒక టేబుల్ టీస్పూన్ నువ్వుల నూనెలో బాగా వేడి చేయాలి. అనంతరం ఆ నూనెను వడబోసి దాన్ని నొప్పిగా ఉన్న చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల తక్షణమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గిపోతుంది.

తులసి ఆకులు..: తులసి ఆకులకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వీటిల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. తులసి ఆకులను దంచి రసం తీసి దాన్ని చెవిలో రెండు చుక్కల చొప్పున వేయాలి. దీని వల్ల నొప్పి నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకుల రసాన్ని కొబ్బరినూనెలో కలిపి ఆ మిశ్రమంలో కాటన్‌బాల్ ముంచి దాని సహాయంతో చెవి లోపల, చెవి అంచు చుట్టూ, చెవి వెనుక సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేస్తుంటే చెవి ఇన్‌ఫెక్షన్ తగ్గిపోతుంది. అదేవిధంగా చెవి సమస్యలను తగ్గించేందుకు యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక భాగం ఆపిల్ సైడర్ వెనిగర్ ను సమానమైన నీరు లేదా ఆల్కహాల్ తో కలపాలి. ఈ ద్రావణంలో కాటన్ బాల్ వేసి ఆ కాటన్ బాల్ ను చెవిలో ఐదు నిమిషాలపాటు పెట్టడం వల్ల చెవి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతోపాటు ఇన్‌ఫెక్షన్ కూడా తగ్గుతుంది. కొద్దిగా ఆలివ్ ఆయిల్ ను తక్కువ మంట మీద వేడి చేసి గోరువెచ్చగా ఉన్న నూనెను రెండు చుక్కల చొప్పున చెవులలో వేసుకోవటం వల్ల చెవి నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు. ఆలివ్ ఆయిల్‌లో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు నొప్పి, ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించడంలో సహాయం చేస్తాయి. అలాగే ఈ చిట్కాను పాటించడం వల్ల చెవి శుభ్రంగా మారుతుంది. ఇక మెడకు సంబంధించిన వ్యాయామాలను చేస్తున్నా కూడా చెవి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే చల్లని లేదా వేడి ప్యాక్‌లను పెట్టుకోవడం వల్ల కూడా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

# దండెం మీ వెంటే..!



వానాకాలమో చలికాలమో ఊళ్లకీ, ట్రిప్పులకీ వెళితే బట్టలు ఆరేయడం అన్నది పెద్ద సమస్యగా ఉంటుంది. రెండు మూడు రోజులైతే ఫర్వాలేదు కానీ అంతకు మించి ఉండాల్సి వస్తే చిన్నవో పెద్దవో దుస్తులు ఉతికి ఆరేసుకోక తప్పదు. కానీచాలా సార్లు అక్కడ వసతి ఉండదు. కొన్నిసార్లు వాతావరణం కారణంగా ఆరు బయట దుస్తులు ఆరే అవకాశం ఉండదు.

అలాంటప్పుడు ఏ చోటైనా కొద్దిగా వసతి ఉంటే చాలు చటుక్కున దుస్తులు ఆరేసుకుని, గబుక్కున తీసేసుకునేలాంటి అవకాశాన్ని కల్పిస్తాయి ఈ 'పోర్టబుల్ క్లాత్స్ లైన్'లు. అవేనండీ పోర్టబుల్ దండేలన్నమాట! వీటికి ఆ చివరా ఈ చివరా హుక్కుల్లాంటివి ఉంటాయి. మధ్యలో తాడుకి బట్టల క్లిప్పులు కూడా పెట్టి ఉంటాయి. ఆరేసిన దుస్తులు బరువు వల్లనో గాలి వల్లనో ఒకదాని మీద ఒకటి పడకుండా ఉండేందుకు మధ్యలో పూసల్లాంటి క్లిప్పులూ ఉంటాయి. గదిలో అవకాశం ఉన్న ఏదో ఓ మూల తాడు చివర ఉండే హుక్కుల్ని తగిలించుకుంటే చక్కగా బట్టలు ఆరేసుకోవచ్చు. కాస్త పొడిబారగానే దుస్తుల్నీ దండేన్నీ తీసేసి బ్యాగులో పెట్టేసుకోవచ్చు. ఆరుబయట ఆరేసుకోవాలన్నా ఇది ఉపయోగకరమే.

# సినిమా..

## రష్మిక మందన్నా మైసా టీంతో ప్రభాస్ కల్కి 2898 ఏడీ స్టంట్ మాస్టర్






పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్ డమ్ సంపాదించింది కన్నడ హీరోయిన్ రష్మిక మందన్నా. ఈ భామ లీడ్ రోల్‌లో నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం మైసా. ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి ప్రభాస్ కల్కి 2898 ఏడీ ప్రాజెక్ట్‌కు పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. అంతేకాదు యాక్షన్ బ్లాప్‌పై పనిచేసేందుకు ఇప్పటికే ఆండీ లాంగ్ గ్యుయెన్ టీం కేరళలో ల్యాండింగ్ కూడా అయినట్టు సమాచారం. షూటింగ్ కూడా త్వరలోనే మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. రష్మిక మందన్నా సినిమాలో తారక్ పొన్నప్ప నటించడం ఇది రెండోసారి. Rawindra Pulle మైసా సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ విడుదల చేయగా.. గూస్‌బంప్స్ తెప్పించడం ఖాయమని చెప్పకనే చెబుతోంది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ అందిస్తున్నాడు. శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో ఇరగదీసిన రష్మిక మందన్నాను మరి కొత్త దర్శకుడు మైసా సినిమాలో ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఇది పక్కా తెలంగాణ సినిమా



'ఖమ్మం, వరంగల్ మధ్య జరిగిన ఓ సంఘటన ఆధారంగా దర్శకుడు ఈ కథ రాసుకున్నాడు. ప్రేమతో కూడిన విషాదభరితమైన ఈ సంఘటన ఆ ఊరిలోనే సమాధి అయింది' అన్నారు దర్శకుడు వేణు ఊడుగుల. ఆయన ఓ నిర్మాతగా ఈటీవి విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్‌తో కలిసి తెరకెక్కించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. సాయిలు కంపాటి దర్శకుడు. నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు ఎమోషనల్ ఫీల్‌తో బయటకొస్తారని బన్నీ వాసు అన్నారు. ఇది పక్కా తెలంగాణ ప్రేమకథా చిత్రమని, ఇక్కడి స్థానికత, ప్రజల జీవితాలను ఆవిష్కరిస్తుందని నటుడు చైతు జొన్నలగడ్డ తెలిపారు. సింగిల్ నరేషన్‌లో వేణు ఊడుగుల ఈ కథకు ఓకే చెప్పారని దర్శకుడు సాయిలు కంపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత వంశీ నందిపాటి, ఈటీవి విన్ నితిన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరో తెలుగు దర్శకుడితో?




తమిళ అగ్ర హీరో సూర్య తెలుగు సినిమాలపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. ఇప్పటికే ఆయన వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. దీని తర్వాత మరో తెలుగు దర్శకుడి కథకు కూడా సూర్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. ఆ దర్శకుడెవరో కాదు, బ్లాక్‌బస్టర్ 'గీతగోవిందం' దర్శకుడు పరశురామ్. ఇటీవలే సూర్యకు పరశురామ్ ఓ కథ వినిపించారట. సూర్యకు కూడా కథ బాగా నచ్చడంతో నటించేందుకు ఓకే చెప్పారట. ఈ చిత్రాన్ని దిల్‌రాజు నిర్మిస్తారని సమాచారం. ఇదిలా వుంటే, వెంకీ అట్లూరి సినిమా తర్వాత ఓ తమిళ సినిమాకు కమిటయ్యా రు సూర్య. ఆ సినిమా తర్వాత పరశురామ్ సినిమా చేయాలని సూర్య భావిస్తున్నారట. అయితే.. పరశురామ్ మాత్రం వెంకీ సినిమా వెంటనే తన సినిమా చేయాలని పట్టుబడుతున్నాడని తెలుస్తున్నది.

## రజనీ రిటైర్మెంట్...



74 ఏళ్ళ వయస్సు లో కూడా స్టార్ హీరోలతో సరిసమానంగా బాక్స్ ఆఫీస్ రికార్డ్స్ ని పాన్ ఇండియా లెవెల్ లో బద్దలు కొడుతూ ముందుకు దూసుకెళ్తున్న ఏకైక సూపర్ స్టార్ రజినీకాంత్ మాత్రమే. ఇండియా లో ఎంతో మంది సూపర్ స్టార్స్ రావొచ్చు, వెళ్లొచ్చు, కానీ రజినీకాంత్ లాంటి సూపర్ స్టార్ ని భవిష్యత్తులో మరొకరిని చూడలేము. అలాంటి హిస్టరీ ని క్రియేట్ చేసిన రజినీకాంత్ ఫిల్మోగ్రఫీ కి త్వరలోనే ఎండ్ కార్డు పడబోతుందా అంటే అవుననే అంటున్నాయి కోలీవుడ్ వర్గాలు. ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసి, శాశ్వతంగా సినీ కెరీర్ నుండి తప్పుకొని, హిమాలయాల్లో శేష జీవితాన్ని గడపాలని రజినీకాంత్ నిర్ణయం తీసుకున్నట్టు కోలీవుడ్ వర్గాల్లో జోరుగా ఒక ప్రచారం జరుగుతుంది. ఈ ఏడాది రజినీకాంత్ నుండి 'కూలీ' అనే చిత్రం విడుదలైందిఈ సినిమాకు డివైడ్ టాక్ వచ్చినప్పటికీ కూడా 520 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం తర్వాత ఆయన 'జైలర్ 2' చేస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ చిత్రం కోసం ఇండియా మొత్తం ఎదురు చూస్తోంది. ఈ సినిమా పూర్తి అయ్యాక, కమల్ హాసన్ తో కలిసి ఆయన ఒక మల్టీస్టారర్ చిత్రం చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాడు. కథ సిద్ధమైంది,కానీ దర్శకుడు ఎవరు అనే విషయం లో నిన్న మొన్నటి వరకు చిన్నపాటి అయోమయ్యం ఉండేది. మొదట్లో ఈ చిత్రాన్ని లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తాడని అనుకున్నారు, కానీ ఆయన అందుకు అంగీకరించలేదు. ఆ తర్వాత డ్యూడ్ మూవీ హీరో ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తాడనే ప్రచారం జరిగింది.దీనికి ప్రదీప్ స్పందిస్తూ తన ఫోకస్ మొత్తం ఇప్పుడు నటన పైనే ఉంది, దర్శకత్వం వహించే ఛాన్స్ లేదని తేల్చి చెప్పాడు.ఇప్పుడు రీసెంట్ గా ఈ కాంబినేషన్ ని తెరకెక్కించేందుకు 'జైలర్ 2' డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ముందుకు వచ్చినట్టు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్న వార్త. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఈ సినిమా తర్వాతే రజినీకాంత్ తన కెరీర్ కి ముగింపు పలకబోతున్నాడని టాక్. రజినీకాంత్ సినీ కెరీర్ కమల్ హాసన్ తోనే మొదలైంది. అప్పట్లో వీళ్లిద్దరు కలిసి ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించాడు. కమల్ హాసన్ హీరో గా నటిస్తే, అందులో రజినీకాంత్ విలన్ గా నటించేవాడు. ఇప్పుడు అదే కమల్ హాసన్ తో కలిసి మల్టీస్టారర్ చిత్రం చేసి తన సినీ కెరీర్ కి టాటా చెప్పే ప్రయత్నం రజినీకాంత్ చేస్తున్నాడని టాక్. ఇదే కనుక నిజమైతే అభిమానుల గుండెలు బద్దలు అయిపోతాయి.

## మెడలో పాముతో ప్రియాంక చోప్రా...





అంతర్జాతీయ నటి ప్రియాంక చోప్రా తన సాహసోపేతమైన చర్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు చూసి నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఒక భారీ పామును ఆభరణంలా మెడలో చుట్టుకుని ఆమె దిగిన ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ప్రియాంక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో కొన్ని ఫోటోలు, ఒక వీడియోను పోస్ట్ చేశారు. తెల్లటి టాప్, డెనిమ్ జీన్స్, స్టైలిష్ బ్యాండనాతో ఉన్న ఆమె, మెడలో ఒక పెద్ద పామును వేసుకుని ఎంతో ధైర్యంగా కెమెరాకు పోజులిచ్చారు. ఆమెతో పాటు భర్త, ప్రముఖ సింగర్ నిక్ జొనాస్ కూడా ఉన్నారు. ప్రియాంక పాముతో చాలా సౌకర్యంగా కనిపించినప్పటికీ, నిక్ జొనాస్ ముఖంలో మాత్రం కాస్త భయం, అసౌకర్యం స్పష్టంగా కనిపించాయి.

ఈ పోస్ట్‌లోని ఒక వీడియోలో నిక్ జొనాస్.. "బేబ్, నీ కొత్త జ్యువెలరీ చాలా బాగుంది" అని అనగా, ప్రియాంక తనదైన శైలిలో స్పందిస్తూ, "థ్యాంక్స్, ఇదే నా కొత్త సెర్పెంటి (పాము ఆకారంలో ఉండే ఆభరణం)" అని బదులిచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, గతంలో తాను పాములతో దిగిన పాత ఫోటోలను కూడా ఆమె పంచుకున్నారు. అందులో ఒకటి 2011లో వచ్చిన '7 ఖూన్ మాఫ్' సినిమాలోనిది కాగా, మరొక ఫోటోలో నాగుపామును చేతితో పట్టుకుని కనిపించారు. తాను 'ది జంగిల్ బుక్' సినిమాలో 'కా' అనే పాము పాత్రకు వాయిస్ ఓవర్ ఇచ్చిన పోస్టర్‌ను కూడా జత చేశారు.

ఈ పోస్ట్‌పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. కొందరు ఆమె ధైర్యాన్ని మెచ్చుకుంటూ, "ది జంగిల్ బుక్‌లో మీ వాయిస్ అద్భుతం" అని కామెంట్ చేయగా, మరికొందరు నిక్ ముఖంలోని భయాన్ని చూసి నవ్వుల ఎమోజీలు పోస్ట్ చేశారు. అయితే, జంతు ప్రేమికుల నుంచి విమర్శలు కూడా వెల్లువెత్తాయి. "వినోదం కోసం జంతువులను వాడటం సరికాదు. వాటికి కూడా ప్రాణం, భావాలు ఉంటాయి. వాటి అనుమతి లేకుండా మనం వాటిని వాడుకోకూడదు. ఈ భూమిని పంచుకుంటున్న తోటి జీవులను గౌరవించడం నేర్చుకోవాలి" అంటూ ఒక యూజర్ తీవ్రంగా స్పందించారు.

## అరుంధతి రీమేక్.. అనుష్క పాత్రని 24 ఏళ్ల బ్యూటీ పోషించనుందా?



తెలుగు సినీ చరిత్రలో సూపర్ నేచురల్ థ్రిల్లర్‌లకు కొత్త దారి చూపిన సినిమా 'అరుంధతి' పునర్జన్మ కథగా తెరకెక్కిన ఈ చిత్రం మంత్రం, మాయ, సెంటిమెంట్, థ్రిల్ అన్నీ కలగలిపి ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. దర్శకుడు కోడి రామకృష్ణ విజన్‌తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. తన ఊరిని, ప్రజలను రక్షించేందుకు ప్రాణత్యాగం చేసిన రాణి పునర్జన్మగా తిరిగి వచ్చే ఈ కథలో అనుష్క అద్భుత నటనతో ప్రేక్షక హృదయాలను గెలుచుకుంది. హర్రర్, థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా అన్నీ సమతూకంగా మేళవించిన ఈ చిత్రం ఇప్పటికీ తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది.'అరుంధతి'తోనే అనుష్క రొమాంటిక్ హీరోయిన్ నుంచి స్టార్ హీరోయిన్‌గా మారింది. ఆ కాలంలో వీఎఫ్ఎక్స్ సన్నివేశాలు ఎంతో చర్చనీయాంశమయ్యాయి. ఉత్తమ నటిగా నంది అవార్డు,ఫిల్మ్‌ఫేర్ అవార్డులు ఆమెకు అందాయి. సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ కమర్షియల్ విజయాన్ని కూడా అందుకుంది. ఇప్పుడు ఈ మైథాలజికల్ థ్రిల్లర్‌ను హిందీలో రీమేక్ చేయడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ నిర్మించనున్నారని, రీమేక్ సినిమాలకి కేరాఫ్ అయిన మోహన్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. అనుష్క పోషించిన లెజెండరీ పాత్రలో ఇప్పుడు యంగ్ సెన్సేషన్ శ్రీలీల నటించనుందని టాక్. అయితే, ఈ వార్తపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ఇప్పటికే ఈ సినిమా 2014లో బెంగాలీలో రీమేక్ అయి విజయం సాధించింది. ఇప్పుడు హిందీ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఈ రీమేక్ రూపొందిస్తారని సమాచారం. అనుష్కలా శ్రీలీల కూడా తన నటనతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుందా? అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215